ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 15, నవంబర్ 2022 | 16 పేజీలు




# ఆత్మస్థైర్యం నింపుదాం..అండగా ఉందాం

## సీనియర్ సివిల్ జడ్జీ జావిద్ పాషా

స్తంభాద్రి, నవంబర్ 14 ప్రభాతవార్త: బాల్యం అమృతపు తుల్యం అని జీవితంలో ఒకసారి అందివచ్చిన అవకాశాన్ని వారికి అందించి వెన్నుదన్నుగా నిలుస్తూ సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మహ్మద్ జావిద్ పాషా పిలుపునిచ్చారు.

2లో...



# ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులకు అస్వస్థత

2లో...

## ఆరోగ్య కేంద్రానికి తరలింపు

- విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే ఆరా
- ఆస్పత్రిలో విద్యార్థినులను పరామర్శించిన డీఈవో



చంద్రుగొండ, నవంబర్ 14 - ప్రభాతవార్త: ఫుడ్ పాయిజన్‌తో చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామంలో హైస్కూల్‌లో 25 మంది విద్యార్థులకు పైగా మధ్యాహ్నం భోజనం తిని అస్వస్థతకు గురైన సంఘటన చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... చంద్రుగొండ మండలం పోకలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 140 మంది విద్యార్థులకు గాను 111 మంది విద్యార్థులు హాజరయ్యారు.





2లో...

# భక్తులతో కిక్కిరిసిన భద్రాద్రి

## జనసంద్రంగా గోదావరి స్నానాల ఘట్టం

- భారీసంఖ్యలో నిత్యకళ్యాణంలో పాల్గొన్న దంపతులు
- శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు
- రామనామంతో కాలినడకన భద్రాద్రి చేరుకున్న వందలాది భక్తులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : కార్తీకమాసం మూడవ సోమవారానికి చేరుకోవడంతో దేశ నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం చేరుకున్నారు. వీరితో పాటు స్థానిక భక్తులు వేలాదిగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించారు. భక్తుల పుణ్యస్నానాలతో పాటు, కార్తీక దీపాలతో గోదా వరి నది కార్తీక శోభను సంతరిం చుకుంది. గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఎటు చూసినా భక్తుల కోలాహలంతో పండుగ వాతావరణం నెలకొంది.





2 లో..



# సిగరెట్ అమ్మకాలపై.. ఆంక్షలు

- 21 సంవత్సరాల లోపు వారికి విక్రయించరాదు
- ఇకపై స్మోకింగ్ జోన్ల కేటాయింపు
- : అక్రమ తయారీ కేంద్రాలపై నిఘా
- చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు కృషి

అశ్వారావుపేట-ప్రభాతవార్త

దేశంలో సిగరెట్ల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం మరిన్ని ఆంక్షలు తేనున్నది. ఈమేరకు ముసాయిదా సిద్ధమైంది. 2015 చట్టం ద్వారా 18 ఏళ్ళ వయస్సు నిండని వారికి విక్రయాల నిషేధమనే నిబంధన ఇప్పటిదాకా అమలులో ఉండగా..,దీన్ని 21 ఏళ్ళకు పెంచారు. అంతేకాకుండా లూజ్ సిగరెట్లను కూడా విక్రయించకూడదని నిర్దేశించారు. బార్లు, రెస్టారెంట్లు, విమానాశ్రయాల్లో పొగత్రాగేవారికోసమని ప్రత్యేక గదులు పెట్టి "స్మోకింగ్ జోన్" ఏర్పాటు చేసేవారు. ఇకపై ఈ వెసులుబాటు కూడా ఉండదు. ఎలాంటి బహిరంగ ప్రదేశాల్లోనూ అవకాశం ఇవ్వరు. దేశంలో ఇప్పటికే అనుమతింపబడిన సిగరెట్ల కంపెనీలకు చెందిన ఉత్పత్తి, డిస్ట్రిబ్యూషన్, సప్లయ్, ఇలా ఏ విభాగమైనా సరే పత్రికల్లో లేదా హోర్డింగుల్లో ప్రకటనలు (ఎడ్వర్టయిజ్‌మెంట్లు) ఇవ్వకూడదు. అంతే కాకుండా ఈ సిగరెట్ల తయారీలో ప్రభుత్వ అనుమతులు లేకుండా సాగుతున్న తయారీ వినియోగంమీద కూడా కొత్త చట్టంలో ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇదే చాలా ప్రధానమైంది. ఎందుకంటే సర్కార్ ఖజానాకి సాలీనా కోటానుకోట్ల ఆదాయానికి ఈ చీకటి ఉత్పత్తి గండి కొడుతున్నట్లు చెబుతున్నారు. దీన్ని లోతుగా అధ్యయనం చేయగా..,సర్కార్‌కే దిమ్మతిరిగే విషయాలు వెలుగులోకి వచ్చాయట. ఆ ఆసక్తికర పర్యవసానాలేంటో ఒక్కసారి గమనిద్దాం.



# కోలాహలంగా గురుకుల క్రీడా పోటీలు

## నేడు పోటీల ముగింపు

భద్రాచలం ప్రభాతవార్త: భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న 6వ రాష్ట్రస్థాయి గిరిజన గురుకుల క్రీడా పోటీలు సోమవారం కోలాహలంగా జరిగాయి. హైజంప్ అండర్ 14 విభాగంలో పి.ఇందు భద్రాచలం జోన్-3(ప్రథమ స్థానం), కే.నందు కొండమల్లేపల్లి జోన్-3(ద్వితీయ స్థానం), హాయ్ జంప్ అండర్ 17 విభాగంలో టి.శ్రీతేజ భద్రాచలం జోన్-3(ప్రథమ స్థానం), ఎం.సరస్వతి జైనూర్

2లో...



# ఘనంగా బాలల దినోత్సవం



వివరాలు లోపలి పేజీల్లో...

# ముఖ్యమంత్రి ఓఎస్డీ ఆకస్మిక తనిఖీ

- నూతన కలెక్టరేట్ భవన పరిశీలన
- నిర్మాణ పనుల్ని వేగవంతం చేయండి
- కలెక్టర్, మంత్రితో ప్రియాంక వర్గీస్
- వి వెంకటాయపాలెం సందర్శన



రఘునాథపాలెం,నవంబర్ 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ఆపరేషన్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రియాంక వర్గీస్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖమ్మం జిల్లా వివెంకటాయపాలెం జాతీయ రహదారి పక్కనే నిర్మాణ దశలో పూర్తికావస్తున్న సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనుల్ని ఆమె పరిశీలించారు. సిఎంఓ కార్యాలయం హైదరాబాద్ నుండి నేరుగా ఖమ్మం చేరుకున్న ఆమె హుటాహుటిన వివెంకటాయపాలెం గ్రామాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌తో కలిసి ప్రియాంక వర్గీస్ కలెక్టరేట్ నిర్మాణ పనులను అనువణువున పరిశీలన చేశారు. నూతన భవనాల పనితీరును స్వయంగా చూసిన అనంతరం ఆమె సంబంధిత గుత్తేదారు, ఇంజనీరింగ్‌శాఖ

16లో...

## శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రంలో అభిషేకాలు



*కల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో గల శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం (అప్పయ్యస్వామి



ఆలయం)లో కార్తీక సోమవారంను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 365 వొత్తులతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ప్రసాద దాతలుగా, పూల దాతలుగా ప్రతి సోమవారం ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ఎస్విడి ప్రసాద్, ఆలయ చైర్మన్ శివలీల కృష్ణ, ధర్మకర్తల మండలి, సభ్యులు వాసిని నారాయణరావు, పెద్దబోయిన నారాయణరావు, సాయి, మాశెట్టి వెంకటేశ్వరరావు, కాకిత రామారావు, కె. ఫణికుమార్, కృష్ణ మోహన్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వివిధ కుటుంబాలను పరామర్శించిన భట్టి

*ముదిగొండ,నవంబర్ 14, ప్రభాతవార్త :*



ముదిగొండ మాజీ సర్పంచ్ ఉసికల సుధారాని, రమేష్ దంపతుల కుమారుడు ఉసికల శ్రీకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సోమవారం రోజున సీఎల్పీ నేత భట్టి విక్ర మార్క ముదిగొండచేరుకొని శ్రీకర్ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే విధంగా రాఘవాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్ను నాగులు, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి కూడా పూలమాల వేసి నివాళులర్పించి వారికి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని రమేష్‌బాబు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు కేటాయించాలని కలెక్టర్‌కి ఫిర్యాదు

*తిరుమలాయపాలెం,నవంబర్ 14, ప్రభాతవార్త :*



ప్రణాళిక ప్రకారం బోధన జరగక విద్యార్థులు నష్టపోతు న్నారని విద్యార్థుల సంఖ్యకు అనుగు ణంగా ఉపాధ్యా యులను కేటాయించాలని కోరుతూ తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మొగలి స్నేహలతకి ఫిర్యాదు చేశారు. ఎస్ఎంసీ చైర్మన్ దండా లింగయ్య తెలిపిన వివరాలు ప్రకారం కాకరవాయి ప్రాథమిక పాఠశాలలో 110 మంది విద్యార్థులకు గాను ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం గురుశంకర్‌నాథ్ మెడికల్ లీవ్‌లో ఉండడంతో ఇద్దరు ఉపాధ్యాయురాలు మాత్రమే బోధన చేస్తున్నారని దీందో ప్రణాళిక ప్రకారం బోధన జరుగక విద్యార్థులు నష్టపోతున్నారని తెలిపారు.

విద్యార్థులకు హోం వర్క్ ఇవ్వడం లేదని, కనీసం మరుగుదొడ్లను సైతం ఉపయోగించకుండా తాళాలు వేస్తున్నారని, దీనికి తోడు కొన్ని నెలలుగా మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనంలో గుడ్డు పెట్టడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తెట్టేలపాడు, జల్లేపల్లి, హైదర్‌సాయిపేట, జల్లేపల్లి ప్రాథమిక పాఠశాలల్లో అదనంగా ఉన్న ఉపాధ్యాయులను బచ్చోడు కాంప్లెక్స్‌లో సర్దుబాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన రోజే మెడికల్ లీవ్‌లో ఉన్న హెచ్ఎం గురుశంకరనాథ్ పాఠశాలలకు రావడం కొసమెరుపు కాగా ఆయనను చూసిన స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు దొంగ మెడికల్ లీవ్‌ల వ్యవహారంపై విచారణ జరిపించాలని అవసరమైతే ప్రభుత్వ వైద్యులచే పరీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు గుంటి సురేష్, శ్రీను, సతీష్, మధు, రాంమల్లు, కృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి రథసారధులు



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్14:*

నేటి బాలలే రేపటి భారతదేశ రథసారధులని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి హైస్కూల్ నందు చిల్డ్రన్స్ డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మహనీయుల స్ఫూర్తితో చిన్నతనం నుంచే మంచి క్రమశిక్షణతో విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాసరావు, వి.రామేశ్వరరావు, వెల్ఫేర్ ఆఫీసర్ డి.నరేష్, హెచ్ఎం స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు పోలీస్‌శాఖ చర్యలు



*పలుచోట్ల బారికేడ్‌లు ఏర్పాటు*

అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాల నివారణకు గాను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. అశ్వారావుపేట నుండి ఖమ్మం రోడ్ వైపు, జంగారెడ్డిగూడెం వైపు అదే విదంగా భద్రాచలం వైపు ప్రధాన రహదారులతో పాటు మండలంలోని పలు రహదారులపై ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి వేగ నియంత్రణ కోసం బారేకేడ్‌లను ఏర్పాటు చేయించారు. రాత్రి వేళలో ఎదురెదురు వాహనాలు ప్రమాదాలకు గురికాకుండా బారికేడ్‌లపై రోడియం స్టిక్కర్‌లను ఏర్పాటు చేయించారు. వాహన దారులు అప్రమత్తంగా ఉండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని సిఐ బాలకృష్ణ సూచించారు. ఈ కారనక్రమంలో ఎస్ఐ రాజేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త:*

జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురష్కరించుకొని నిర్వహించుకునే బాలల దినోత్సవ వేడుకలను అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపధ్యంలో పలు పాఠశాలల్లో విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అదే విధంగా విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో అలరించారు. పలుచోట్ల ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించగా వేషధారణలోచిన్నారులు అరలించడం జరిగింది.

## నేరాలు-దారుణాలు

## చేపల వేటలో గేలానికి చిక్కిన మొసలి పిల్ల -భయాందోళనలో గ్రామస్తులు



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని నడికుడి గ్రామశివారులో ఉన్న చెరువులో కొందరు గిరిజనులు సాంప్రదాయ చేపల వేటకు అని వెళ్ళి గేలాలు వేశారు. అందులో ఒక గేలానికి మొసలి పిల్ల రావడంతో ఆశ్చర్యానికి గురై భయపడ్డారు. మూడు సంవత్సరాలుగా ఆ చెరువులో నీళ్ళు అధికంగా ఉండడంతో చేపల వేటకు వెళ్ళడం లేదని, ఈ సంవత్సరం నీరు తగ్గడంతో చేపల వేటకు వెళ్తే గాలానికి మొసలి పిల్ల పడడం ఆశ్చర్యాన్ని కలిగించిందని గ్రామస్తులు తెలిపారు. ఇంకా ఆ చెరువులో మొసలి పిల్లలు మాత్రమేనా లేక పెద్ద మొసళ్ళు కూడా ఉన్నాయా అనే అనుమానం గ్రామస్తులు వ్యక్తపరుస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*అశ్వాపురం,నవంబర్14,ప్రభాతవార్త.*



నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం పరిధిలోని తుమ్మలచెరువు, ఆనందాపురం, చింతిర్యాల, మొండికుంట, మల్లెలమడుగు గ్రామాలలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. ధాన్యం పూర్తిగా ఆరబెట్టిన తర్వాతే కేంద్రాలకు తీసుకొని రావాలని,ఏ గ్రేడు కి వ్ంటాలుకు 2060రూపాయలు,కామన్ గ్రేడుకు 2040రూపాయలని తెలిపారు.ఈ కార క్రమాలలో తుమ్మలచెరువు సర్పంచ్ బండ్ల సంధ్యారాణి,ఎంపీటీసీ తాటి పూజిత,సర్పంచులు ఊసా జ్యోతి,కోడి కృష్ణవేణి,తహశీల్దార్ వి సురేష్‌కుమార్,రైతులు,సంఘం సీఈఓ కుంజా రామారావు,సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు ఢీకొని యువకుడు మృతి

*అశ్వాపురం,నవంబర్14,ప్రభాతవార్త.*

గొల్లగూడెం పంచాయితీపరిధిలోని చింతిర్యాల క్రాస్‌రోడ్డుకు చెందిన



కణతాల శివ(32)ను గొందిగూడెం సమీపంలో ఆదివారం రాత్రి మణుగూరు-సికింద్రాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో రైలు పట్టాలపైనే తల,మొండెం వేర్వేరుగా పడిపోయాయి. గొందిగూడెం గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని,మృతదేహాన్ని పంచనామాకు పంపారు.మృతుడి భార్య గతంలో ఆత్మహత్య చేసుకున్నట్లు,వారికి ఒక బాబు వున్నట్లు తెలిపారు.

## మురుగు కాలువలను శుభ్రం చేయాలి

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పురపాలక సిబ్బందిని మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు ఆదేశించారు. పట్టణంలోని 13వ వార్డులో సోమవారం ఆయన స్థానిక కౌన్సిలర్ కడకంచి పద్మతో కలసి పర్యటించారు. వార్డులో నెలకొని ఉన్న సమస్యలను స్థానిక ప్రజల వద్దకు వెళ్లి నేరుగా తెలుసుకున్నారు. పట్టణవాసులు వార్డులలో చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని ఇళ్లలోని చెత్తను పురపాలక వాహనంలోనే వేయాలని తెలిపారు. ప్రజలంతా తడ ి పొడి చెత్తను వేరుచేసి చెత్తరహిత పురపాలకంగా ఇల్లెందును తీర్చిదిద్దేందుకు సహకరించాలని పేర్కొన్నారు. వార్డులలోని మురుగుకాలు వలను సిబ్బంది ఎప్పడికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు.

# క్రీడామైదానాలకు దళితుల భూములే కావాలా ?



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
మండలంలో సీతానగరం గ్రామంలో నిర్మించే క్రీడామైదానానికి ఎన్నో సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న దళితుల భూములే కావాలా అని బిఎస్పీ మండల అద్యక్షులు సరియం భీం అన్నారు. సోమవారం ఆ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చెన్నం నాగరాజు ఆధ్వర్యంలో సీతానగరం గ్రామంలోని భూ నిర్వాసితులైన దళితుల పోరాటానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సీతానగరం గ్రామంలో దళిత కుటుంబాలకు చెందిన సుమారు రెండు ఎకరాల వ్యవసాయ భూమిని ఎటువంటి సర్వే నిర్వహించకుండా, సమాచారం ఇవ్వకుండా గ్రామపంచాయతీ తీర్మానం చేయకుండా ఏకపక్షంలో అట్టి భూమిని ఎలా అప్పగిస్తారని ఆ భూమిలో జీవనాధారంగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న దళితులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు తడికల శివకుమార్, పొడితూరి రవీంద్రప్రసాద్, కొప్పుల నారాయణ, ధనగం వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవారత్న అందుకున్న నీలి ప్రకాష్

చర్ల, ప్రభాతవార్త :




చర్ల మండలానికి చెందిన లయన్ నీలి ప్రకాష్ సోమవారం ఢిల్లీలో జరిగిన బహుజన సాహితీ అకాడమీ (బిఎస్ఏ) వారిచే సేవారత్న అవార్డును అందుకున్నారు. నీలిప్రకాష్ 2019 అక్టోబర్‌లో లయన్స్ క్లబ్ ద్వారా సేవా దర్పణ్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నీలిప్రకాష్ మాట్లాడుతూ .. సేవారత్న అవార్డు మీ కోసం మేమున్నాం సహాయక సమితి సభ్యులందరి తరుపున అందుకున్నానని, ఈ గుర్తింపు రావడం దాతలు మిత్రులు, శ్రేయోభిలాషులు, సంస్థ సభ్యుల కృషి ఫలితమేనని, అందుకే ఈ రెండు అవార్డులు వారికి అంకితం చేస్తున్నానని అన్నారు. ఈ అవార్డులు మరింత బాధ్యత పెంచాయని, సమ సమాజ స్థాపనకు అందరి అభ్యున్నతికి పాటుపడేలా మన నడవడిక ఉండాలని, అందరి అభిమానం, ఆప్యాయత, సహాయ, సహాకారాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

## ఎస్టీ సెల్ వైస్ చైర్మన్‌గా సోడి చలపతి

చర్ల, ప్రభాతవార్త :
కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్‌గా పులిగుండాల సర్పంచ్ సోడి చలపతి నియమింపబడ్డారు. ఈ మేరకు జిల్లా చైర్మన్ నాయక్ నుండి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీ సెల్ విభాగానికి వైస్ చైర్మన్‌గా నియమానికి సహకరించిన డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, బుడగం శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## అతిథి హోటల్ యజమాని రాంబాబుకు ఘనసత్కారం



భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణం వాసి ఇండియన్ హాస్పిటాలిటీ 2022 రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత ధూళిపూడి రాంబాబును సోమవారం గ్రీన్‌భద్రాద్రి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ మరియు ఈ.పీ.కరుస్ (ఈ.పీ.ఐ.సీ.యూ.ఆర్.యూ.ఎఫ్) వారి సంయుక్త ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన పోటీలలో ఇండియన్ హాస్పిటలిటీ 2022 రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత గ్రీన్‌భద్రాద్రి కార్యవర్గ సభ్యులు ధూళిపూడి రాంబాబును స్థానిక శ్రీవెంకటేశ్వర విలాస్ నందు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు, పాకాల దుర్గాప్రసాద్, కురిచేటి శ్రీనివాసరావు, గ్రీన్‌భద్రాద్రి సభ్యులు చారుగుళ్ళ వెంకట నాగభూషణం, ఆకుశెట్టి ఉమాశంకర్, గోళ్ళ భూపతిరావు,రాఘవేంద్ర హోటల్ యజమాని బొలిశెట్టి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
చాచా నెహ్రూ జయంతి ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బిబ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహిళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మైపా మణి, పుట్టి లక్ష్మి, రాసమల్ల కమల, చిన్ని గిరిజ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## తడి,పొడి చెత్తలపై అవగాహన




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణంలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల నందు తడి, పొడి, హానికర చెత్త వ్యర్థాలపై ఐటీసీ వావ్ ఈశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధ:గా కళాశాల విద్యార్థులచే భద్రాచలం అశోక్‌నగర్ కాలనీ నందు శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుకుల డిగ్రీ కళాశాల సిబ్బంది ఎన్ఎస్ఎస్‌పీవో సుజాత, టీం మెంబర్స్ ఎం.బాలాజీ, టి.మోహన్, 80 మంది విద్యార్థులు, ఐటీసీ వావ్ ఈశ్రీ ఫౌండేషన్ ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ రమ్య, ఫీల్డ్ కో.ఆర్డినేటర్స్ అయ్యప్ప, రాజేశ్వరి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:
భద్రాచలం పట్టణంలో అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు భారతీయ సంస్కృతి, సంప్రదాయం ప్రతిబింబించేలా ధరించిన వేషధారణ అందరిని ఆకట్టుకుంది. అంగన్‌వాడీ టీచర్ మాధవి మాట్లాడుతూ.. పిల్లల్లో చిన్నప్పటి నుండి జాతీయ భావం, సంస్కృతి, సంప్రదాయం, మహనీయుల చరిత్ర పట్ల అవగాహన కల్పిస్తే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్వైజర్ సావిత్రి, కేంద్రం సహాయకురాలు తిరుపతమ్మ, మిని టీచర్ ప్రమీల, విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు.

## గిరిజనేతరుల ఆక్రమణలు తొలిగించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:
దమ్మక్కగూడెం కేంద్రంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ నేతృత్వంలో వారం రోజులుగా సాగుతున్న ఆదివాసీ భూ పోరాటం విషయంలో ప్రభుత్వ యంత్రాంగం నిమ్మక్క నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నందున పోరాటాన్ని ఉధృతం చేస్తూ వేలాది ఆదివాసీలతో దమ్మక్కగూడెం నుండి భద్రాచలం ఐటిడిఏ, అంబేద్కర్ సెంటర్ మీదుగా ఎటపాక తహసీల్దార్ ఆఫీస్ చేరుకొని డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సున్నం వెంకటరమణ అధికారులతో మాట్లాడుతూ.. గిరిజనేతరుల కబ్జాలో ఉన్న అక్రమ పట్టాలుగా మారిన ప్రభుత్వ భూమి, ఆదివాసీ భూమి నుండి అక్రమార్కులను, అక్రమాలు తొలగించే వరకు ఈ ప్రభుత్వ భూముల్లోనే ఉంటామని, ప్రభుత్వం అక్రమార్కులను తొలగించకపోతే ఆదివాసీ సంక్షేమ పరిషత్ గిరిజనేతరులను తరిమికొట్టెపని చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ తెలంగాణ అధ్యక్షులు ఉయిక శంకర్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వాగబోయి చంద్రయ్య, ఏపీ ఏఎస్పీ సీనియర్ నాయకులు బంగారు వెంకటేశ్వర్లు, ఏవీఎస్పీ జిల్లా నాయకులు కుంజా శ్రీను, వేలాదిగా ఆదివాసీలు పాల్గొన్నారు.




## ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతి వేడుకలు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.లక్ష్మీనగరం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, వేమనరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, లంకశివకుమార్, కనుబుద్ధిదేవా, పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
చిన్ననల్లబెల్లి, కాశీనగరం గ్రామాలలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సహకారంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు సోమవారం ప్రారంభించారు. మంత్రి పువ్వాడ నిధులతో కాశీనగరం గ్రామంలో రూ.5లక్షలతో చిన్నన ల్లబెల్లి గ్రామంలో రూ.5లక్షల నిధులతో సీసీ నిర్మాణ పనులు ప్రారంభిం చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు, మండల అధ్యక్షులు అన్నెం సత్యనా రాయణమూర్తి, ఎంపీటీసీ తునికి సీత, సర్పంచ్‌లు మిడియం జయ, పూనెం కనకదుర్గ, తునికి కామేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి శోభారాణి, గ్రామస్తులు, ఉయిక చంద్రయ్య, రాజేష్, కారం రాముడు, కృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పోడు రైతులకు చట్టాలపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
చిన్ననల్లబెల్లి గ్రామపంచాయతీలో ఉన్న కే.జిన్నెలగూడెం గ్రామంలో



పోడురైతులకు పోడు చట్టాలపై అవగాహన కల్పించారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అన్నెం సత్యనారాయణమూర్తి రైతులతో మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వడం కోసం జీవో నెంబర్ 144 తెచ్చిందని, దీని వలన పోడు రైతులకు మేలు జరుగుతుందని, పోడు రైతులకు రైతుబంధు పథకం వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. పోడు భూముల సర్వేకు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, ఉపాధ్యక్షులు తునికి కామేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

# భట్టిని కలిసిన టీడీపీ జిల్లా నాయకులు



***బోనకల్, నవంబర్ 14, ప్రభాతవార్త :***

తెలుగుదేశం పార్టీ మధిర నియోజకవర్గం ముఖ్య నాయకులతో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డా।7 వాసిరెడ్డి రామనాథం, ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు కలిసి సీఎల్పీ మధిర నియోజకవర్గ శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్కని మర్యాద పూర్వకంగా తన క్యాంపు కార్యాలయంలో కలిసి ముందుగా మధిర నియోజకవర్గానికి దళిత బంధు మంజూరు చేయించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ నియోజకవర్గంలోని అనినన మండలాల్లో పార్టీలకు అతీతంగా నిజమైన అర్హులను గుర్తించాలని కోరారు. అలాగే నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై వారికి విన్నవించడం జరిగింది. అలాగే నియోజకవర్గంలోని మధిరని రెవిన్యూ డివిజన్‌గా చేయాలని, సీఎం రిలీఫ్ ఫండ్ విజ్ఞప్తులను పరిష్కరించాలని, రోడ్ల సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని మేము తెలియజేసిన అన్ని విషయాలపై స్పందించి అన్ని సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తారని హామీ ఇచ్చారు. వారిని కలిసిన వారిలో ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శులు గుత్తా సీతయ్య, కేతినేని హరీషన, మండల పార్టీ అధ్యక్షులు మల్లాది హన్మంతరావు, మార్నిడు పుల్లరావు, రావుట్ల సత్యనారాయణ, దోమందుల సామేలు, కనపరినత వీరబాబు, ఖమ్మం నగర అధ్యక్షులు వడ్డెం విజయ్, సాధినేని హన్మంతరావు, చింతనిప్పు నాగేశ్వరరావు, గురిజాల సత్యనారాయణ, పాల్గొన్నారు.

# హైస్కూల్ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు







***బోనకల్, నవంబర్ 14, ప్రభాతవార్త :***

మండల పరిధిలోని ఆళ్ళపాడు కేవియం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ మర్రి తిరుపతిరావు, హెచ్‌ఎం రమేష్ అధ్యక్షతన బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతిరావు మాట్లాడుతూ.... బాలల దినోత్సవం 2022 నేడు.. నాడు 1964 సంవత్సరం నుండి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. బాలల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 14 స్వాతంత్ర్య భారతదేశం యొక్క మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవంగా జరుపుకుంటారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టం. ఖాళీ సమయం దొరికినప్పుడల్లా వారితో గడిపేవారు. పిల్లలు కూడా ఆయనను ముద్దుగా చాచా నెహ్రూ అని పిలిచేవారు. కాబట్టి 1964వ సంవత్సరం నుండి జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు బాలల దినోత్సవంగా జరుపుకుంటారు. బాలల దినోత్సవం జరుపుకోవడం వెనుక ఉననన వాస్తవ పిల్లల అవసరాలను గుర్తించడం వారి హక్కులను రక్షించడం దోపిడీని అరికట్టడం పిల్లలు సరియైన ఎదుగుదల కోసం కృషి చేయడం అయితే 1964లో జవహర్‌లాల్ నెహ్రూ మరణాంతరం భారత పార్లమెంట్‌లో ఒక తీర్మానం ఆమోదించబడింది. నవంబర్ 14న బాలల దినోత్సవంగా గుర్తించబడిందని పిల్లలకు గుర్తు చేశారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూకి పూలాభిషేకం చేసి పిల్లలతో క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆళ్ళపాడు అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం సందర్భంగా పిల్లల చేత చాచా నెహ్రూ అంగన్వాడీ ఆయా, అంగన్వాడీ టీచర్ నెహ్రూ పోలీసు వేషధారణ పిల్లలచే ఆకర్షణతో నిలిపారు. పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు పీఈటీ మాధవరావు, అంగన్వాడీ టీచర్లు పద్మ, హుస్సెన్‌బీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నీట్ విద్యార్థికి గ్రామస్తుల సన్మానం



***మధిర, నవంబర్ 14, ప్రభాతవార్త :***

నీట్‌లో ర్యాంకు సాధించి హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో మెడికల్ కళాశాలలో సీటు సాధించిన విద్యార్థి కనపర్తి మనోజ్‌ను సోమవారం మాదాపురం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన జైభీమ్ అంబేద్కర్ యూత్ ఆద్వర్యంలో ఈ పౌర సన్మానం నిర్వహించారు. మనోజ్‌కుమార్‌ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని వక్తలు పేర్కొన్నారు. దాతలు రూ. 53వేలు విద్యకయ్యే ఖర్చులు నిమిత్తం అందజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామానికి చెందిన కనపర్తి ఈదయ్య (ఎంపీడీవో) నల్లపు తిరుపతిప్రకాష్‌రావు (తహాశీల్దార్), ఇల్లురు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఎస్కె సైదులు, మహాదేవపురానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు నల్లపు నర్సయ్య, నల్లపు రవి, కనపరినత సుబ్బు, చింతమాల గోపాల్, గ్యారామెల్కి, పిల్లి నాగేశ్వరరావు, కనపర్తి రాదాకృష్ణ, మనోజ్ తల్లిదండ్రులు, బంధువులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా సహకార వారోత్సవాల వారోత్సవాలు



***ముదిగొండ, నవంబర్ 14, ప్రభాతవార్త :***

మండలం సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో 69వ వార్షికోత్సవ సందర్భంగా జెండా ఎగురవేసిన తుఫాకుల యల్లగొండ స్వామి మాట్లాడుతూ... సహకార సంఘాలు వ్యవస్థ మొదట జర్మనీ దేశంలో స్థాపించబడ్డాయి. తర్వాత ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో సహకారోద్యమం ప్రారంభమైంది. భారతదేశంలో 1904 సంవత్సరంలో ఈ ఉద్యమం ప్రారంభమైనది. వీటికి సహాయం చేయడానికి ప్రభుత్వంలో సహకార మంత్రిత్వ శాఖలు ఏర్పాటు చేయబడ్డాయి. రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిలలో సహకార భూమి తనఖా బ్యాంకులు స్థాపించబడ్డాయి. మన రాష్ట్రంలో వివిధ రంగాల్లో సుమారు 12వేలకు పైగా సహకార సంఘాలున్నట్లు అంచనా. వ్యవసాయ మన ప్రజల ముఖ్యమైన వృత్తి. దీనికి కావాల్సిన పెట్టుబడులు లభించక రైతులు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు తీసుకొని వానిని సకాలంలో తీర్చలేక తమ స్థిరాస్తులను అమ్ముకోవడం జరుగుతుంది. రైతులే సహకార సంఘం ద్వారా తమకు కావాల్సిన నాణ్యమైన పరికరాలు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు, ఎరువులు పొందవచ్చును. పండిన పంటలకు కూడా మార్కెటింగ్ సదుపాయం కల్పింస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్మన్ భట్టు పురుషోత్తం, డైరెక్టర్ వనం ప్రదీపాతన, సీఈవో వెంకటరత్నం, సహకార సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



***ఎర్రుపాలెం, నవంబర్ 14, ప్రభాతవార్త :***

ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెడ్డిపాలెం గ్రామంలో ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని నెహ్రూ విగ్రహానికి ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతదేశపు తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 14 నవంబర్ 1889న ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో జన్మించారు. చిన్నపిల్లలు అంటే అమితమైన ప్రేమ జవహర్‌లాల్ నెహ్రూకి ఉంది. కనుక ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం విశేషం. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నెహ్రూ 1923 సెప్టెంబర్‌లో ఎన్నికైయ్యారు. బెల్జియంలో జరిగిన అణగారిన జాతుల మమాసభలకు భారత కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా హాజరైయ్యారు. 1929లో లాహోర్లో జరిగిన కాంగ్రెస్ మహాసభల్లో నెహ్రూ అధ్యక్షుడిగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మధిర నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్‌గాంధీ, కాంగ్రెస్ పాఈర్ట నాయకులు కంచర్ల వెంకటనర్సయ్య, షేక్ శభాష్, గూడేటి బాబురావు, నండ్రు జనార్దన్, నరేష్, పాముల లక్ష్మణన, దేవరకొండ కొండ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో సామూహిక శ్రీమంతాలు



***బోనకల్, నవంబర్ 14, ప్రభాతవార్త :***

బోనకల్ లోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసం నిర్వహించారు. సర్పంచ్ భూక్యా సైదానాయక్, ఎసీడీపీవో కమలప్రియ హాజరైయ్యారు. అనంతరం గర్భిణీలకు పండ్లు, పూలు అందజేసి ఆశీర్వదించారు. అదే విధంగా వారికి కావాల్సిన ఐరన్, కాల్షియం తదితర మందులు అందజేశారు. మహిళలు, శిశువుల సంపూర్ణ ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మీ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గర్భినీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఎసీడీపీవో మాట్లాడుతూ.... గర్భిణీలు పోషకాహారాలు తప్పనిసరిగా తీసుకోవాలని, అలాగే తల్లులు తమ పిల్లలకు 6నెలలు వచ్చే దాకా తల్లిపాలు తాపించాలని సూచించారు. మీరు ఉండే ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాఘవగౌడ్, పీహెచ్‌సి, సీహెచ్‌వో శ్రీనివాసరావు, ఏఎన్ఎం సరస్వతి, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, శిరీష, నాగమణి, ప్రసూనాంబ, ఆశాలు లీల, విజయ, తులసి, దుర్గ, అంగన్వాడీ ఆయాలు, పలువురు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.






## పుస్తక పఠనం ఓ చక్కని అలవాటు

**: ఎమ్మెల్యే**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



పుస్తక పఠనం ఓ చక్కని అలవాటు అని, గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ఐఎంఏ హాల్‌లో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకలను జ్యోతిప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. గ్రంథాలయం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని, ఉద్యోగార్ధులు, విద్యార్థులకు ఎంతగానో మేలు చేస్తాయని అన్నారు. పుస్తకాలు చదవడం వల్ల మేధాశక్తి పెరుగుతుందని, గ్రంథాలయాలపై ఆధారపడి చదువుకున్న ఎందరో ఉద్యోగాలు సంపాదించి చక్కటి జీవితాన్ని, పాఠకుల సంఖ్యను పెంచేందుకు ఏర్పాటు చేసిన వారోత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ మోరె భాస్కర్, గ్రంథ పాలకులు డి.వరలక్ష్మి, మణిమృదుల, వివిధ శాఖ గ్రంథాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

*కొత్తగూడెం క్రైం, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



టేకులపల్లి మండలం చింతోనిచెలక గ్రామానికి చెందిన కావూరి బ్రహ్మేశ్వర్‌రావు హైదరాబాద్ వెళ్లడం కోసం వారి గ్రామం నుంచి ఆటోలో కొత్తగూడెం వచ్చి పాత డిపో దగ్గర దిగి బస్టాండ్ వైపు వెళ్తున్న మరొక ఆటోలో ఎక్కి దిగేటప్పుడు తన కూతురుకి చెందిన సుమారు లక్ష రూపాయల విలువైన 9 పట్టు చీరెలను కలిగిన బ్యాగు మరిచిపోగా ఆటో డ్రైవర్ అయిన ఏలూరు వెంకటేశ్వర్లు నిజాయితీగా వ్యవహరించారు. 3వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించాడు. బ్యాగ్ పోగొట్టుకున్న వ్యక్తి పోలీస్ స్టేషన్లఓ సమాచారం ఇవ్వగా సరైన విచారణ చేసి సీసీ కెమేరాలను పరిశీలించి ఆటో డ్రైవర్ చేత బాధితుడు బ్రహ్మేశ్వర్‌రావుకు పోలీసుల సమక్షంలో చీరెలు గల బ్యాగ్ అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ అబయబ్య ఆటో డ్రైవర్ అయిన ఏలూరు వెంకటేశ్వర్లును అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి

*సుజాతనగర్, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని సుజాతనగర్ పంచాయతీ కారార్యలయం వద్ద ఏర్పాటు చేరసిన జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూల మాల వేసి నివాళు లర్పించారు. చిన్నారులకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్య క్రమంలో ముస్లీం మైనార్టీ సెల్ చైర్మన్ అజ్మత్ పాషా (అజ్జు), కాంగ్రెస్ నాయకులు గరీబ్‌పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం, వీరాపురం రామలక్ష్మణ్‌రావు, బానోత్ కోటేష్ నాయక్, చందర్, ఎనుగంటి నరసింహారావు, సరికొండ శ్రీనివాస్‌రాజు, వీర్ల రామకృష్ణలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం

*టేకులపల్లి, నవంబర్ 14 - ప్రభాతవార్త:*

మండలంలోని కొండగులబోడు ఎంపీయూపీఎస్ పాఠశాలలో హెచ్ఎం ఎంఎం రమేష్ అధ్యక్షతన బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈవో కే.రాంసింగ్ పాల్గొని మాట్లాడుతూ... చాచానెహ్రూ జన్మదిన వేడుకలను బాలల దినోత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అనానరు., అనంతరం జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సులానగర్, బొమ్మనపల్లి కాంప్లెక్స్ పరిధిలోని




ఎంపీపీఎస్ జెండాల తండా, బిల్లుడు తండా, మద్రాస్‌తండా, రావులపాడు పాఠశాలల పిల్లలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీ టీఈడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షుడు హాతీరాం నాయక్, మద్రాస్‌తండా సర్పంచ్ రాజేందర్ నాయక్, కిషోర్‌సింగ్, ఉప సర్పంచ్ నరసింహారావు, ఎస్ఎంసీ చైర్మన్ సరోజిని, సుందర్, దస్రు, బాలు, తారాచంద్, ఉపాధ్యాయులు, నరసింహా, బాలు, నాను పాల్గొన్నారు,.

## పీవీకే5 గని సమస్యలపై అధికారులతో సమీక్ష

*కొత్తగూడెం, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గని సమస్యలపై గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్‌ను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మాట్లాడారు. గనిలో మ్యాన్‌రైడింగ్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని, మైనింగ్‌స్టాఫ్‌కు టెక్నికల్ స్టాఫ్‌కు ప్లేడేలను పెంచాలని, ఓటీ చేసిన ఉద్యోగులకు ఓటీలు కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కూసన వీరభద్రం, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్యలు పాల్గొన్నారు.

## ఈనాటి బాలలే రేపటి పౌరులు

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



బాల్యం అమూల్యమైందని, ఈనాటి బాలలే రేపటి పౌరులని కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. పిల్లలతో కేక్ కట్ చేయించారు. వారికి చాక్లెట్లు, బిస్కెట్లు అందించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శివకుమారి, శ్రీదేవి, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా పూజలు

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 14 - ప్రభాతవార్త:*

మండలంలోని అశోక్‌నగర్‌లో వేంచేసిన రాములవారి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఎంపీటీసీ కొల్లు పద్మ పాల్గొన్నారు. స్థానిక మహిళలతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బృందం, భక్తులు పాల్గొన్నారు.

## టెన్తు, ఇంటర్ పరీక్ష ఫీజు పేరుతో నిలువుదోపిడి: కామేష్

*కొత్తగూడెం, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొని మాట్లాడుతూ... ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రతీ ఏడాది అకాడమిక్ ఫీజులను ఎడాపెడా పెంచుతున్నారని, అధఫికారులు పట్టించుకోకోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు నిలువుదోపిడీకి గురవుతున్నారని మండిపడ్డారు. పది, ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు విషయంలో ఇదే పద్ధతది అవలంభిస్తున్నారని వివరించారు. ఈ కార్యమ్రంలో మాలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, శనిగరపు నిరంజన్, బాపనపల్లి కల్యాణ్, కమలి, కౌసల్యలు పాల్గొన్నారు.

## భారతదేశ తొలిప్రధానికి ఘన నివాళి

*కొత్తగూడెం, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



భారతదేశ తొలి ప్రధానికి టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ ఘనంగా నివాళులర్పించారు. పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను బస్టాండ్ సెంటర్‌లోని రైటర్‌బస్తీలో ఉన్న జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టీపీసీస మెంబర్ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో దేశ ప్రధాని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, సకినాల వెంకటేశ్వరరావు, ఆంతోటి పాల్, జలీల్, కొప్పుల రమేష్, వేలేటి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, గడ్డిగుట్ట నరేష్, రాంమూర్తి, ఫైజుద్దీన్, అజరయ్య, సద్దాం హుస్సేన్, అజహర్, జక్కుల, శ్రీనివాస్, పంచాల నాగభూషనం, భూక్యా శ్రీనివాస్, దినేష్, పవన్‌లు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో మట్కా రాయుళ్లు

*కొత్తగూడెం క్రైం, నవంబర్ 14 - ప్రభాతవార్త:*

విశ్వసనీయ సమాచారం మేరకు జీఆర్‌బస్తీలో బండ దినేష్‌రెడ్డి ఇంట్లో మట్కా ఆడుతున్నారని మాచారం అందుకున్న త్రీటౌన్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఆరుగురు వ్యక్తులు మట్కా ఆడుతూ పట్టుబడ్డారు. వారి నుంచి రూ.2180 నగదు, రెండు సెల్‌ఫోన్లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఇందులో బండ దినేష్‌రెడ్డి ఆర్గనైజర్ కాగా అతనికింద ఎస్‌డీ సలీం, సలీమ్‌లు బుకీలుగా పనిచేస్తున్నారు. ఇంకా వీరి ఇచ్చిన సమాచారం మేరకు పట్టణంలో ఇంకా కొందరు మట్కా బుకీలు, ఆడేవాళ్లు పేర్లు తెలిశాయి.



రెండు కంటే ఎక్కువ సార్లు పట్టుబడ్డ వారి వివరాలు సేకరించి వారిపై రౌడీషీట్‌లు ఓపెన్ చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

# వైద్యాలయాలు దేవాలయాలతో సమానం: ఎమ్మెల్యే

*పాల్వంచ, నవంబర్ 14 - ప్రభాతవార్త:*

ప్రాణం పోసే వైద్యులు దేవుళ్లతో, వైద్యాలయాలు దేవాలయాలతో సమానమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని నాగారం, సంగెంలతో పాటు పట్టణ పరిధిలోని ఇందిరానగర్‌లో రూ.48 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలను ఆయన ప్రారంభించారు. సీఎం కేసీఆర్ వైద్య ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పాల్వంచలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీలను మంజూరు చేయించారన్నారు. త్వరలోనే సీఎం కేసీఆర్ వీటిని



ప్రారంభించ నున్నారన్నారు. ఈకార్యక్ర మంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఐటీడీఏ డీఈ రాములు, ఏఈ శ్రీకాంత్, డాక్టర్ రాజశేఖర్, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, కిలారు నాగేశ్వరరావు, మహిపతి రామలింగం, సరనంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## పోడు సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



పోడు సర్వేలో భాగంగా సోమవారం మండలంలోని పునుకుడు చెలక, బంగారుచెలకలో పోడు సర్వే జరుగుతున్న తీరును ఎంపీడీవో రామారావు పరిశీలించారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీలు, శివారు గ్రామాలు 15 కలిపి మొత్తం 34 గ్రామాల్లో 3668 మంది ధరఖాస్తులు చేసుకున్నారు. ఎస్టీలు 2884 మంది, ఇతరులు 784 మందికి సంబంధించిన భూముల సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 20వ తేదీలోగా మిగిలిన 756 మంది పోడు భూములను సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అనీల్, హరీష్, ఎఫ్‌బీవోలు సుమిత్ర, మాలు, ఎఫ్‌ఆర్‌సీ చైర్మన్లు పాల్గొన్నారు.

## చిన్న శిశుమందిర్‌లో బాలల దినోత్సవం

*పాల్వంచ టౌన్, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



పాల్వంచ సాయిబాబా గుడి పక్కన ఉన్న చిన్న శిశు మందిర్ స్కూల్‌లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజా లక్ష్మీ , దారా దీపక్ పుట్టినరోజు వేడుకలు నిర్వ హించారు. అదే విధంగా బాలల దినోత్సవం సంద ర్భంగా చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్య క్రమంలో చలువాది రాజ్యలక్ష్మీ, ప్రిన్సిపాల్ నాగజ్యోతి, టీచర్లు పుష్ప, సువర్ణ, జూలూరి మల్లేష్, జూలూరి మణి, కొత్తగుండ్ల తేజ, పసుమర్తి నిర్మల, దారా పద్మ, దారా నరసింహారావులు పాల్గొన్నారు.

## సహకార సంఘం బలోపేతానికి కృషి చేయాలి : కొత్వాల

*పాల్వంచ, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



సహకార సంఘాల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. 69వ సహకార వారోత్సవాల సందర్భంగా సోమవారం పాల్వంచ సొసైటీ కార్యాలయం ఎదుట కొత్వాల పతాకావిష్కరణ చేశారు. ప్రతీ ఏడాది నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజుల పాటు సహకార వారుఒత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టరులన బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, సామా జనార్ధన్‌రెడ్డి, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సీఈవో లక్ష్మీనారాయణ, సురేందర్‌రెడ్డి, లక్ష్మీ, శోభారాణి, రైతులు, పూసల విశ్వనాథంలు పాల్గొన్నారు.

## పాఠశాలలో బాలల దినోత్సవం

*పాల్వంచ, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



చాపరాలపల్లి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. హెచ్‌ఎం రమేష్‌రాథోడ్ పాల్గొని చిన్నారులతో కేక్ కట్ చేయించారు. రెండు రోజులుగా చిన్నారులకు నిర్వహించిన చిత్రలేఖనం, పాటల పోటీల్లో గెలుపొందని వారికి బహుమతులు అందించారు. పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ కృష్ణ, ఉపాధ్యాయులు సరోజ, రాధ పాల్గొన్నారు.




## శ్రీనివాసరెడ్డి మృతికి కూనంనేని సంతాపం

*చుంచుపల్లి, నవంబర్ 14 - ప్రభాతవార్త:*

మండలంలోని సారయ్యకాలనీకి చెందిన ఉముడుల శ్రీనివాసరెడ్డి



అనారోగ్యంతో మృతి చెందారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొని ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, నాయకులు ఉన్నారు.

## అన్నారుపాడులో వైద్య శిబిరం

*జూలూరుపాడు, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



మండలంలోని అన్నారుపాడు గ్రామంలో జూలూరుపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ పోటు వినోద్, డాక్టర్ శ్రీధర్‌లు పాల్గొని వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఎంపీహెచ్‌ఎస్ రాధిక, హెచ్‌ఏ జానకీరాం, ఏఎన్‌ఎంలు వెంకటముత్యం, నాగలక్ష్మీ, ఆశాలు, ఐసీఎంఆర్ టీమ్ మెంబర్లు ప్రీతి, శ్రావణి, ఉపేందర్, ప్రవీణ్, ప్రకాష్‌లు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో బాలల దినోత్సవం

*పాల్వంచ, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలో శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నరేష్, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పీపీటీ ఇంచార్జి శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాటసారులకు పండ్ల పంపిణీ

*రఘునాథపాలెం,నవంబర్ 14 ప్రభాతవార్త:*

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాటసారులకు సోమవారం పండ్లు పంపిణీ చేశారు. రోడ్డు పక్కన నివసిస్తున్న నిరుపేద కుటుంబాల్లోని పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ చేయిచేయి కలిపి పేదలకు చేయూతనిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాతృభూమి సేవా సొసైటీ అధ్యక్షులు రామకృష్ణ, సెక్రటరీ తారకరామ,వాసవి మహిళా స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు జ్యోతిరెడ్డి,నవ్య,హరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య స్కూల్‌లో బాలల దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



మండలంలోని శ్రీవిద్య విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలను వైభవంగా నర్వ్రహించారు. పాఠశాల యాజమాన్యం అయిన చైర్మన్ ఎంవీ చౌదరి, సీఈవో శ్రీచైతన్య కృష్ణలు పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రు గురించి సందేశాన్ని అందించారు. ఈ నాటి బాలలే రేపటి భావిభారత పౌరులని అన్నారు.



ప్రిన్సిపాల్ నగేష్ గుప్తా, ఇబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చెరకు మద్దతు ధర టన్నుకు రూ.3,150లు

### -మధుకాన్ షుగర్స్ ఎండి నామా కృష్ణయ్య వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*

2022-23 చెరకు క్రషింగ్ సీజన్‌కు గాను చెరకు మద్దతు ధర టన్నుకు రూ.3,150లు చెల్లించనున్నట్లు మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరక్టర్ నామా కృష్ణయ్య వెల్లడించారు. చెరకు టన్నుకు ప్రభుత్వం నిర్ణయించిన ఎఫ్‌ఆర్‌పి రూ.3020లకు అదనంగా మధుకాన్ షుగర్స్ యాజమాన్యం రూ.130లు కల్పి మద్దతు ధర మొత్తం రూ.3,150లుగా ఆయన ప్రకటించారు. సోమవారం అమ్మగూడెం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ నందు స్ధానిక పత్రికా విలేకరులతో ఫ్యాక్టరీ ఎండి నామా కృష్ణయ్య మాట్లాడుతూ సం క్రాంతి తర్వాత నరికే చెరకు నరుకుడుకు ప్రతి టన్నుకు రూ.50లు అదనంగా ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ఈ క్రషింగ్ సీజన్‌లో 4లక్షల 50వేల టన్నుల చెరకును క్రషింగ్ జరపాలని ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్ణయించిందని ఆయన చెప్పారు. నష్టాలలో ఉన్న ఇక్కడి పాలేరు



కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం నుంచి 2002 సంవత్సరంలో మధుకాన్ వ్యవస్ధాపకులు టేకోవర్ చేసుకుని నేటికి 20వ సంవత్సరాలు అయ్యిందన్నారు. దాదాపు 1250 టన్నుల చెరకు క్రషింగ్ కెపాసిటి కల్గిన ఫ్యాక్టరీని ప్రస్తుతం 3500 టన్నుల క్రషింగ్ సామర్ధ్యానికి పెంచినట్లు ఆయన చెప్పారు. ఫ్యాక్టరీలో కోజనరేషన్, మల్టీ ఫీడ్ డిస్టిలరీలను స్ధాపించి మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్‌గా ఒక సమగ్ర షుగర్ కోప్లెక్స్‌గా రూపుదిద్దుకుందని ఆయన చెప్పారు. గత రెండు దశాబ్దాలుగా వాతావరణ మార్పులు, మార్కెట్ ఒడిదుడుకులు, కరోనా సమయం, ఆర్ధిక సంక్షోభాలను అధిగమిస్తూ మధుకాన్ షుగర్స్ నేడు 21వ చెరకు క్రషింగ్‌ను ఆదివారం మధుకాన్ సంస్ధల వ్యవ స్ధాపకులు, టిఆర్‌ఎస్ లోక్‌స భాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు దంపతులు, ఫ్యాక్టరీ ఎండి నామా కృష్ణయ్యల చేత పూజా కార్యక్రమాలతో ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ ప్రారంభించారు. రాభోయే 2023-24 సంవత్సరం చెరకు క్రషింగ్ సీజన్‌కు గాను ఫ్యాక్టరీలో 5లక్షల 37వేల టన్నుల చెరకు, 10.8శాతం పంచదార రికవరీతో క్రషింగ్ చేయాలని ప్రణాళికలను సిద్దం చేసినట్లు ఆయన చెప్పారు. 2022 సీజన్‌లో చెరకు సాగును ప్రోత్సహించేందుకు చెరకు రైతులకు ప్రోత్సా హకాలను అందచేయనున్నట్లు ఆయన చెప్పారు. రాభోయే సంవ్స తరాలలో ఫ్యాక్టరీ యాజ మాన్యం, చెరకు రైతులు సమిష్టిగా కృషి చేస్తేనే రైతులకు, ఫ్యాకరీ యాజ మాన్యంకు లాభదాయక ంగా ఉంటు ందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ సిజిఎం కోటయ్య, కేన్ మేనేజర్ పమిడి వెంకటేశ్వర్లు, జిఎం ఫైనాన్స్ ఎస్.వెంకటేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

# నవ భారత నిర్మాత చాచా నెహ్రూ

### -జాతి ఐక్యతకు దేశ అభివృద్ధికి పాటుపడిన మహానేత
### -నెహ్రూ జయంతి వేడుకల్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

*ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం:*

నవభారత నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించిన మహనేత జవహర్‌లాల్ నెహ్రూ అని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. చాచా నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన విరోచిత పోరాటంలో ప్రత్యేక భూమిక పోషించిన నెహ్రూ స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ తొలి ప్రధానిగా ఆయన దేశ అభివృద్ధి కోసం అనేక ప్రణాళికలు రచించారని ఆయన పేర్కొన్నారు. జాతి ఐక్యత కోసం, అభివృద్ధి కోసం పూర్వ అభివృద్ధి కోసం భారీ నీటి ప్రాజెక్టులతో సహా అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నెహ్రూ స్థాపించారని గుర్తు చేశారు. కాని నేడు ఆయా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటుపరం చేస్తూ జాతి ఐక్యతకు ముప్పు వాటిల్లే విధానాలను నేటి బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జాతి ఐక్యతను కాపాడుకోవాల్సి అవసరం



ఉందని, నాడు కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన జాతీయ సంస్థలను, వ్యవస్థలను ప్రైవేట్‌పరం కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మహనీయుల త్యాగాలు వృధా కాకుడదని ఆయన ఆకాంక్షించారు. జవహర్‌లాల్ నెహ్రూకు చిన్న పిల్లలంటే ఎంతో ఇష్టమన్నారు. అందుకు ఆయన పుట్టినరోజును భారత జాతి మొత్తం బాలల దినోత్సవంగా జరుపుకుంటుందని ఆయన అన్నారు. స్వర్గీయ మాజీ ప్రధాని నెహ్రూ ఆశయ సాదనకు పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు,టిపిసిసి సభ్యులు మొహమ్మద్ జావేద్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కిసాన్ కాంగ్రెస్ నాయకులు శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్‌చౌదరి, టిపిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,నాయకులు మహ్మద్ గౌస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య, కాంగ్రెస్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

*విద్యావిభాగం ఖమ్మం, నవంబర్ 14 ప్రభాతవార్త:*



త్రివేణి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి తెలిపారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నెహ్రూకు పిల్లలన్నా, గులాబీ అన్న అమితమైన ప్రేమ అన్నారు. 1964లో నెహ్రూ మరణించిన తరువాత ఆయన పుట్టినరోజైన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించిదన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి-కృష్ణవేణి పాఠశాలల అదిపతి వై.వెంకటేశ్వరరావు,సిఆర్‌ఓ మురళీకృష్ణ,ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, క్యాంపస్ ఇంచార్జ చార్లెస్,ముస్తఫా,అశోక్,సందీప్,ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు, విద్యార్ధిని, విద్యార్ధులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఆధునిక దేవాలయాలు

### -ట్రాఫిక్ సిఐ అంజలి

*ఖమ్మం, నవంబర్ 14 ప్రభాతవార్త:*



పాఠశాలలే విద్యార్ధులకు ఆధునిక దేవాలయాలు అని ఖమ్మం ట్రాఫిక్ సిఐ అంజలి పేర్కొన్నారు. చాచా నెహ్రూ జయంతి సందర్భంగా సర్వజ్ఞ పాఠశాలలో జరిగిన జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి విద్యార్ధికి ఒక లక్ష్యంగా ఉండాలని, ప్రణాళికబద్ధంగా చదువుతూ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదటి ప్రధానమంత్రి నెహ్రూ అని, ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమన్నారు. పార్లమెంట్‌లో కాదని నెహ్రూగారి మాటలను గుర్తుచేశారు. చిన్నారులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని, మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్రకుమార్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్ధిని
# అభినందించిన కమిషనర్

*కార్పొరేషన్,నవంబర్ 14 ప్రభాతవార్త:*



స్కిప్పింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన పోతురాజు నిహంత్‌ను ఖమ్మం నగర పాలక మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి అభినందించారు. కేంద్రీయ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి స్కిప్పింగ్ పోటీల్లో ప్రధమంగా నిలిచి గోల్డ్‌మెడల్ సాధించిన నిహంత్‌ను, అతని తండ్రి పోతురాజు రమేష్,తదితరులను అభినందించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో రెవెన్యూ సెక్షన్ అధికారులు జి.శ్రీనివాస్ కె.శ్రీనివాస్,ప్రభుత్వ డ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్షులు హాకీమ్ తదితరులు ఉన్నారు.

### ప్రియదర్శిని మహిళల కళాశాలలో
# కొలువుల జోరు

*ఖమ్మం ప్రభాతవార్త, నవంబర్ 14:*



ప్రియదర్శిని మహిళల కళాశాలకు చెందిన 11 మంది విద్యార్థినులు ఇన్మోవిడు టెక్నాలజీ, బెంగుళూరుకు చెందిన సంస్థలో ఏడు లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు విద్యార్ధినులను అభినందించారు. విద్యార్థులు కష్టంతో చదివితే ఏదైనా సాధించగలరని అదే విధంగా మిగిలిన విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాల్ మాట్లాడుతూ విద్యార్ధినులకు కావాల్సిన ఇంటర్వ్యూ,స్కిల్స్, గ్రూప్ డిస్కషన్, టెక్నికల్ స్కిల్‌లో మెళుకువలను నేర్పించడం ద్వారా విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను సాధించుకోగలగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడిలు నరసింహారావు, రమేష్,కుమారస్వామి,డాక్టర్ పి.విజయలక్ష్మి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజు ఔదార్యం

### -నిరుపేద కుటుంబానికి చేయూత

*వైద్యవిభాగం ఖమ్మం, నవంబర్ 14 ప్రభాతవార్త:*



ఇంటి పెద్దను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న నిరుపేద కుటుంబానికి కొండంత అండ నిలిచి అంతు చిక్కని వ్యాధితో తనికెళ్ళ గ్రామానికి చెందిన లేడబోయిన సలీం అనారోగ్యంతో మృతి చెందారు.అకాల మృతి చెందిన వారి కుటుంబ పోషణ నిమిత్తం సోమవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.తనికెళ్ళ గ్రామానికి చెందిన లేడబోయన సలీం, దుర్గ దంపతులకు సాయి (6),దర్శిని (4) కలరు. రెక్కల కష్టంతో బతుకు బండిని లాగేస్తూ కుటుంబ భారమంతా వెళ్లదీస్తున్న తరుణంలో ఆ కుటుంబాన్ని విధి వక్రీకరించి మృత్యువు వెంటాడింది. ఇంటి పెద్దదిక్కు సలీం అకాల మరణంతో కుటుంబం మొత్తం దిక్కులేని స్థితిలో నిలువ నీడ లేక చేతిలో చిల్లి గవ్వ లేకుండా కొట్టుమిట్టాడుతున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రకు కన్నీళ్ళతో మొరపెట్టుకున్న చిన్నారులు, తల్లి దుస్థితికి చలించిన ఆయన తన వంతుగా రూ.50వేల నగదును అందజేశారు. కుటుంబ పోషణ కొరకు కూరగాయల వ్యాపారం చేసుకొని జీవిస్తానని దాత చూపిన దాతృత్వానికి కుటుంబంతో పాటు తనికెళ్ళ గ్రామస్తులు అభినందించారు. తనికెళ్ళ గ్రామంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు యువకులకు రవిచంద్ర తన సొంత డబ్బుతో క్రికెట్ కిట్‌లు కొనుగోలు చేసి అందజేశారు.

## మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి...

### విలేకరుల సమావేశంలో బాధుతుడు సుబ్రహ్మణ్యం

*ఖమ్మం, నవంబర్ 14, ప్రభాతవార్త :*

ఖమ్మం నగరం బుర్హాన్‌పురంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ కు చెందిన ఓ ప్రభుత్వ అధికారి పక్కనున్న ప్లాట్‌ను కబ్జా చేసి 3అంతస్తుల భవనాన్ని నిర్మించడని, అక్రమంగా నిబంధనలకు వ్యతిరేకంగా బిల్డింగ్ నిర్మాణం చేపడితే ఖమ్మం నగర మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని సాయి ప్రభాత్ నగర్‌కు చెందిన బాధితుడు డా॥ సీవీఎన్ సుబ్రహ్మణ్యం ఆరోపించారు. సోమవారం ఖమ్మం ప్రెస్క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.... బుర్హాన్‌పురంలోని తన ఇంటి స్థలంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఓ వ్యక్తి తన భార్య పేరు మీద ఇంటి నిర్మాణం చేపడుతూ తనకు ఇంటి స్థలంలోకి చొచ్చుకొని వచ్చి, బేస్ మట్టం పగులగొట్టి సరిహద్దు దాటి అక్రమంగా భవన నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశానని, ఇట్టి విషయమై సమాచార హక్కు చట్టం కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించి నగరపాలక కమిషనర్ నోటీసులు జారీ చేశారని తెలిపారు. అక్రమ నిర్మాణంపై విచారణ జరిపి జీవో 168 ప్రకారం చర్యలు చేపట్టవల్సిందిగా మున్సిపల్ కమిషనర్‌కు జిల్లా కలెక్టర్ లిఖిత పూర్వక ఆదేశాలు అందాయని తెలిపారు. అధికారులు స్పందించి అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఖమ్మం నగర మున్సిపల్ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు.



## తరగతి గది నుంచే దేశ నిర్మాణం

### రెజోనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్ కొండ శ్రీధర్‌రావు

*ఖమ్మం (విద్యావిభాగం), నవంబర్ 14, ప్రభాతవార్త :*

స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో భారత తొలి ప్రదాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా చిన్నారుల ఆటపాటలతో వారి కేరింతల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణిలు పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరినపంచి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా శ్రీదర్‌రావు మాట్లాడుతూ... కల్మషం లేని పిల్లలు అంటే నెహ్రూకి అమితమైన ప్రేమ, ఇస్టం అని దేశ నిర్మాణం జరిగేది పాఠశాలలోనే గానీ, పార్లమెంట్‌లో కాదని నెహ్రూ మాటలను గుర్తు చేస్తూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్ళాలంటే జ్ఞానం, ఆవిష్కరన నైపుణ్యాలు, పట్టుదల, నిజాయితీ వంటి లక్షణాలు ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ... నేటి విద్యాలయాలే ఆధునిక దేవాలయాలని నెహ్రూ మాటలు తెలియజేస్తూ బాల్యం ఎంతో విలువైందని, సరైన మార్గాలలో మిమ్మల్ని నడిపిస్తూ ఉన్నత వ్యక్తిత్వంతో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ సిద్ధం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం ప్రసన్నరావు, ఉపాద్యాయునీ, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## రెజొనెన్స్‌లో ఘనంగా దినోత్సవ వేడుకలు

*ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 14, ప్రభాతవార్త :*

బాలల దినోత్సవ వేడుకలు స్థానిక వీడీయోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్, ఎస్‌వీఎంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్స్ కొండ శ్రీధర్‌రావు, కె నీలిమ, ఆర్వీ నాగేంద్రకుమార్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులరినపంచారు. దేశం కోసం ప్రాణాలర్పించిన చాచానెహ్రూ, గాంధీజీ, వివిధ నాయకుల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు విద్యార్థులలో ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఎంఎ బేగ్, గోపాలకృష్ణ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఫాస్టర్ల సమస్యల్ని పరిష్కరించాలి

### -నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### -మహాసేన జిల్లా అధ్యక్షులు సంజీవరావు

*రఘునాథపాలెం,నవంబర్ 14 ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా నెలకొని ఉన్న ఫాస్టర్ల సమస్యలను ప్రభుత్వం సానుకూలతతో పరిష్కరించి ఆదుకోవాలని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మహాసేన జిల్లా అధ్యక్షులు మందా సంజీవరావు కోరారు. రఘునాథపాలెం మండలం మంచుకొండలో సోమవారం ఫాస్టర్స్ ఫెలోషిప్ 2023 నూతన కమిటీని నిరీక్షణ ప్రార్థన మందిరంలో స్పెషల్ ఆఫీసర్ మందా తిమోతి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీ అధ్యక్షులుగా వెగ్గళం ఇమ్మానియేల్,సెక్రటరీగా నల్లగట్ల లాజర్,కోశాధికారిగా కూరపాటి శ్యామ్యూల్, ఛైర్మన్‌గా ఎం.సంజీవరావు,వర్కింగ్ కమిటీ ఛైర్మన్‌గా నందిపాటి అశోక్,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తేజావత్ జోసెఫ్ నాయక్‌లు ఎన్నికయ్యారు. ఉపాధ్యాక్షులుగా రేవూరి జయరాజ్, గౌరవ అధ్యక్షులుగా బోడా డానియేల్, గౌరవ సలహాదారులుగా ఎల్.జీవరత్నం, సహాయ కార్యదర్శిగా వంగూరి విజయ్‌కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా మందా రామారావు, కార్యవర్గ సభ్యులుగా ప్రేమ్‌కుమార్,ఏసోపులు ఎన్నికయ్యారు. అనంతరం మండల దైవజనుల సమక్షంలో ఎన్నికైన నూతన పాలకవర్గాన్ని శాలువాతో సన్మానించారు.

## ఖమ్మం డిపోకు నూతన అసిస్టెంట్ మేనేజర్

### -పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రతినిధులు

*కార్పొరేషన్,నవంబర్ 14 ప్రభాతవార్త:*

ఆర్టీసీ ఖమ్మం డిపోకు హైదరాబాద్ హెచ్‌సియూ డిపో నుండి నూతనంగా బదిలీపై వచ్చిన అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్యను సోమవారం ఉదయం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు సహకారం అందించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రతినిధులు ఆయనను కోరారు. సంస్థ అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేద్దాం, అభివృద్ధి సాదిద్దామని ఈ సందర్భంగా నూతన అసిస్టెంట్ మేనేజనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజినల్ అధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు,రీజినల్ సహాయ కార్యదర్శి తోకల బాబు,డిపో కమిటీ నాయకులు గుండు మాధవరావు,గుగ్గిళ్ళ రోశయ్య,పగిళ్ళపల్లి నరసింహారావు, బండారు శ్రీను, కె.మధుసూదన్‌రావు,బుగ్గవీటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.






## ఖమ్మంలో త్వరలో ప్రజా వైద్యశాల

### -నిరుపేదలకు ఉచిత సేవలే లక్ష్యం

### -తొలి విడతగా రెండు అంబులెన్స్‌లు

### -వివిసి ట్రస్టు ద్వారా ప్రణాళిక

### -సిఎండి వంకాయలపాటి రాజేంద్రప్రసాద్

*వైద్యవిభాగం ఖమ్మం, నవంబర్ 14 ప్రభాతవార్త:*

ఖమ్మం నగరంలో త్వరలో నిరుపేదలకు ఉచిత సేవల లక్ష్యంగా ప్రజావైద్యశాలను స్థాపించనున్నట్లు వివిసి,విఆర్‌ఏ గ్రూప్స్ అధిపతి,సిఎండి వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) వెల్లడించారు. సోమవారం దివంగత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ 59వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 120 మంది సంస్థ ఉద్యోగులు రక్తదానం చేశారు. అనంతరం భారీ ఎత్తున పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహించి తొలి విడతగా నిరుపేదలకు వైద్య సేవలు అందించటానికి రెండు అంబులెన్స్‌లను తీసుకవచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యవసర సమయాల్లో చాలా మంది పేదలకు రక్తం దొరక్క ఇబ్బందులు పడుతున్నారని తమ సంస్థ ద్వారా ప్రణాళిక రూపొందించి వారికి చేరువ కావాలనే లక్ష్యంతో వైద్యశాలను స్థాపించాలని నిర్ణయించామన్నారు. ఇప్పటికే అత్యాధునిక హంగులతో అన్ని రకాల మందులు సిద్ధంగా ఉంచామని ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు కూడా అందుబాటులోకి తీసుకురావటానికి తన మందు ఉన్న కర్తవ్యమన్నారు.ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్నవారందరూ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకొని సంస్థ సిఎండి తీసుకున్న నిర్ణయానికి హర్షామోదం తెలుపుతూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సంస్థ ఉద్యోగులకు రూ.75వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం వివిసి విఆర్‌ఏ మహిళా ఉద్యోగులకు ఛైర్మన్ వంకాయలపాటి ద్రౌపది చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిసి గ్రూప్స్ డైరెక్టర్‌లు వంకాయలపాటి వికాస్ చౌదరి, వంకాయలపాటి వీరేంద్ర చౌదరి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఖమ్మం డిపోకు నూతన అసిస్టెంట్ మేనేజర్

### -పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రతినిధులు

*కార్పొరేషన్,నవంబర్ 14 ప్రభాతవార్త:*

ఆర్టీసీ ఖమ్మం డిపోకు హైదరాబాద్ హెచ్‌సియూ డిపో నుండి నూతనంగా బదిలీపై వచ్చిన అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్యను సోమవారం ఉదయం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు సహకారం అందించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రతినిధులు ఆయనను కోరారు. సంస్థ అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేద్దాం, అభివృద్ధి సాదిద్దామని ఈ సందర్భంగా నూతన అసిస్టెంట్ మేనేజనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజినల్ అధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు,రీజినల్ సహాయ కార్యదర్శి తోకల బాబు,డిపో కమిటీ నాయకులు గుండు మాధవరావు,గుగ్గిళ్ళ రోశయ్య,పగిళ్ళపల్లి నరసింహారావు, బండారు శ్రీను, కె.మధుసూదన్‌రావు,బుగ్గవీటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





**పినపాక, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని టి.కొత్తగడెంలో మహిళా సమైఖ్యతల ఆధ్వర్యంలో నిర్వహించబోయే ధాన్యం కొనుగోలు కేంద్రాలను జడ్పీటీసీ దాట్ల సుభద్రదేవీ, అదేవిధంగా జానంపేట, బయ్యారం, దుగినేపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ గుమ్మడి గాంధీ సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుందని, రైతులు ఆరుగాలం పండించిన ధాన్యాన్ని మద్దతు ధర కల్పిస్తూ దళారుల నుండి మోసపోకుండా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యంలో ఏ గ్రేడ్ రకం క్వింటాలకు రూ.2,060, సాధారణ రకానికి రూ.2,040గా నిర్ణయించారని, రైతులకు ప్రభుత్వం అందించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అద్యక్షులు రవిశేఖర్‌శర్మ, ఉపాధ్యక్షులు బత్తు వెంకటరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్‌లు ఇనుకుర్తి నాగలక్ష్మి, సహకార సంఘం డైరెక్టర్ చిట్టిమల్ల వెంకటనర్సు, స్థానిక సర్పంచ్‌లు రజిని, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సత్తిబాబు, డైరెక్టర్‌లు కొండేరు రాము, డీసీసీబీ బ్యాంకు మేనేజర్ నందవ్, సంస్థ సీఈవో సునీల్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, డ్వాక్రా మహిళలు, ఈవోలు, రైతులు తొండపు నరేష్‌రెడ్డి, పప్పుల వెంకటరెడ్డి, పాడి దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలు రేపటి సూర్యులు



## -ఎక్సలెంట్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**మణుగూరు రూరల్, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు స్థానిక ఎక్సలెంట్ పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో సందడి చేశారు. పిల్లలే ఉపాధ్యాయులుగా మారి పిల్లలకు బోధన చేయడం వారిలో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసప్ షరీఫ్ మాట్లాడుతూ.. నేటి బాలలు రేపటి సూర్యులని, వారి భవిష్యత్తు ఉన్నత చదువులతో ప్రకాశవంతంగా వెలగాలన్నారు. విద్యార్థులు ఏ రంగంలో టాలెంట్ ఉందో



గుర్తుపట్టి తల్లిదండ్రులు అడుగులు వేయిస్తే.. తమదైన స్థాయిలో రాణిస్తూ.. తల్లిదండ్రుల, గురువుల పేరు నిలబెడుతు న్నారన్నారు. దేశానికి మొదటి ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ చేసిన సేవలు అనితర సాధ్యమన్నారు. దేశ పురోగమనంలో ఆయన పాత్ర కీలకమని ఎన్నో పథకాలు చేపట్టి దేశాభివృద్ధిలో ఆయన ఘనత చూపారన్నారు. అందుకే ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా చేసుకుంటున్నామన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణను పాటిస్తూ గౌవ్యాని నిర్దేశించుకొని నెహ్రూ లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఆదిశగా పయనించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలు వివిధ వేషధారణలో దుస్తులు ధరించి,ప్రత్యేక ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. వివిధ ఆటపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎండి. ఖాదర్,డైరెక్టర్ ఎండి.యాకూబ్ షరీప్, ఉపాధ్యాయినీ ఉపాద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



## -ఘనంగా నెహ్రూ జయంతివేడుకలు-రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

**అశ్వాపురం,నవంబర్14,ప్రభాతవార్త.**

భారత తొలిప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.ఎంపీపీ ముత్తినేని సుజాత ఎమిలీ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్దులకు పాఠాలు బోధించి,వారికి చాక్లెట్లు,మిఠాయిలు పంచిపెట్టారు.మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థినీ,విద్యార్దులు ఉపాధ్యాయుల పాత్ర పోషించి పాఠాలు బోధించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు సర్పంచ్ కోడి కృష్ణవేణి,ఎస్ఎంసీ సభ్యులు కమటం వెంకన్న,ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్‌సాగర్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. మొండికుంట గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో, అంగన్‌వాడీకేంద్రంలో సీడీపీఓ ప్రమీల ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.దేశ తొలిప్రధానిగా ఆయన అందించి న సేవలను కొనియాడారు. ఎక్సలెంట్,రవీంద్ర పబ్లిక్ స్కూల్స్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రవీంద్ర పాఠశాల డైరెక్టర్ దొడ్డ రమేష్ బాలలదినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్దులకు వివరించారు.

# అన్ని రంగాల్లో సింగరేణి ఉద్యోగులు ప్రతిభ చాటాలి



**మణుగూరు, ప్రభాతవార్త,**

ః అన్ని రంగాల్లో సింగరేణి ఉద్యోగులు ప్రతిభను చాటాలని, వృత్తి వరకే కాకుండా క్రీడా, కళారంగాల్లో కూడా రాణిస్తూ సంస్థకు మరింత గుర్తింపు తేవాలని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ అన్నారు. సోమవారం ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు డబ్ల్యూపీఎస్‌అండ్‌జీఏ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగుల క్రీడా పోటీలు ప్రారంభించి మాట్లాడారు. మణుగూరు, ఇల్లందు ఏరియాలకు బాడీ బిల్డింగ్, వేయిట్ లిఫ్టింగ్, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బొగ్గు ఉత్పత్తితోపాటు సింగరేణీయులు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ కోల్ ఇండియా స్థాయిలో సంస్థకు గుర్తింపు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కార్యదర్శి వి.రామేశ్వరరావు, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్, టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు డి.వీరభద్రయ్య, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ, నిజాముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్14**ః ఆశ్రమ స్కూల్, హాస్టల్‌లో పని చేస్తున్న వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలో ఆశ్రమ స్కూల్, వర్కర్ల దీక్ష శిబిరంను సందర్శించి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యమ్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, ముత్యాల వెంకటేశ్వర్లు, అన్నబత్తల వెంకన్న పాల్గొన్నారు.




## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**పినపాక, ప్రభాతవార్త :**

మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఈ బయ్యారం క్రాస్‌రోడ్డులో గల ప్రముఖ ప్రైవేటు పాఠవాల ఎక్సలెంట్ భాష హై స్కూల్‌లో సోమవారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిఆ ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ ఎండీ యూసఫ్‌షరీఫ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన ఉన్నతమైన విద్యను అభ్యసించి మంచి పౌరులుగా ఎదిగి తల్లిదండ్రులకు, దేశానికి గౌరవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్దిని,విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల డైరెక్టర్స్ ఎం.డీ.ఖాదర్, ఎండీ గబ్బర్, ముక్కు వెంకటనర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సహకార సంఘం వారోత్సవాలు షురూ



**పినపాక, ప్రభాతవార్త :**

పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా జెండాను అధ్యక్షులు రవిశేఖర్‌వర్మ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుండి పినపాక కరకగూడెం మండలంలోని రైతులకు సబ్సీడీల రూపంలో ఎన్నో రకాల విత్తనాలను సకాలంలో అందజేస్తూ తోడ్పడడం జరుగుతుందని, రైతులు సహకార సంఘం నుండి పొందిన రుణాల సంబంధించిన వడ్డీలను సకాలంలో చెల్లించి సంస్థ అబివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తుల వెంకటరెడ్డి, సంఘ డైరెక్టర్ కొండేరు రాము, సొసైటీ సీఈవో సునీల్, సిబ్బంది చందా కాంతారావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఉమానీలకంఠేశ్వరుడిని దర్శించుకున్న డీఎస్పీ, సీఐ దంపతులు

**పినపాక, ప్రభాతవార్త :**



చింతలబయ్యారం గ్రామంలో గోదావరి నది ఒడ్డున కాకతీయుల కాలంలో నిర్మించిన ప్రసిద్ధ పురాతన శ్రీఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం డిఎస్పీ కే.రాఘవేంద్రరావు, ఏడూళ్ళబయ్యారం సీ.ఐ బూర రాజగోపాల్‌ల దంపతులు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. పవిత్ర కార్తీక మాసం సందర్భంగా పవిత్ర గోదావరి నది తూర్పు ముఖంగా ఉన్న ప్రసిద్ధ శివాలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
చాచా నెహ్రూ జయంతిని పుస్కరించుకుని ప్రతియేటా నవంబర్ 14న జరుపుకునే బాలల దినోత్సవాన్ని పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారత మాజా ప్రధాని దివంగత చాచా నెహ్రూ గొప్పతనాన్ని విద్యార్థులకు సవివరంగా





తెలియజేశారు. విద్యార్థులు అనునిత్యం పాఠశాలల్లో విజ్ఞానాన్ని పెంపొందించుకునే విధంగా ముందుకు సాగాలని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులనే నినాదాన్ని గుర్తు చేసుకుంటూ ఆ దిశగా దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీని జ్ఞానాన్ని పెంపొందించుకునే విధంగా వినియోగంచుకోవాలని లేని పక్షంల విద్యార్థులు చెడుమార్గంవైపు అడుగులు వేసే అవకాశం లేకపోలేదని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తర్వాత వారి నడవడిక అలవాట్లపై శ్రద్ధ వహించాలని, విద్యార్థులను సెల్‌ఫోన్‌ల నుంచి దూరంగా ఉండే



విధంగా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకను వెలికితీసేందుకు పాఠశాలల్లో తమవంతు కృషి చేస్తున్నామని తల్లిదండ్రులు సైతం ఆ దిశగా ఆలోచించి విద్యార్థులను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ ఉండాలన్నారు. సమాజంలో జరిగే చెడును



మాత్రమే గ్రహించి చెడుకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు చిన్నిచిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకుంటూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దానివల్ల తల్లిదండ్రులకు బాదను మిగిల్చినవారవుతున్నారని తెలిపారు. విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించారు. పట్టణంలోని మార్గదర్శిని పాఠశాల డైరక్టర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, డైరక్టర్లు యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ, మాంటిస్సోరి డైరక్టర్ జోస్‌నెడుంతుండం, ప్రిన్సిపల్ బిజ్జు, మాస్టర్‌మైండ్స్ పాఠశాల డైరక్టర్ సర్వేశ్వర్‌రావు, శోభారాణి, ప్రియదర్శిని పాఠశాల డైరక్టర్ మహేందర్ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసి నెహ్రూ గొప్పతనాన్ని తెలియజేశారు.

# బొమ్మనలపల్లి పాఠశాలలో బాలల దినోత్సవం

**టేకులపల్లి, ప్రభాతవార్త :**
టేకులపల్లి మండలం బొమ్మనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, పాఠశాల ఛైర్మన్ బుర్ర వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను కార్యక్రమానికి విచ్చేసిన టేకులపల్లి సీఐ అంతోటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బాలరాజు, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు చంద్రశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల వైస్ ప్రెసిడెంట్ చీమల సత్యనారాయణ, బొమ్మనపల్లి సర్పంచి లావుడ్య శంకర్, ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు సర్పంచి సురేందర్, నాయకులు ఆంతోటి రాకేష్, కాలె అభినయ్, ఉపాధ్యాయులు కంగల వెంకయ్య, పద్మ, రాధ పాల్గొన్నారు.



## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**గుండాల, నవంబరు 14 ప్రభాతవార్త :**
మండలంలో పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పునస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లో సోమవారం బాలల దిరోత్సవ వేడుకలు ఘణంగా నిర్వహించారు. స్థానిక హైస్కూల్, ప్రగతి విద్యాలయం, కాచనపల్లి యస్‌టి బాలుర పాఠశాలల్లో విద్యార్థులే ఉపాద్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసారు. ఉపాద్యాయ బృదం విద్యాబోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతుల ప్రధానం చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన



సమావేశాల్లో ప్రధానోపాద్యాయులు కిషన్, సత్యంలు మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకి చిన్నారులన్నా, గులాభీలన్నా చాలా ఇష్టమని నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. విద్యార్థులే తమ తోటి విద్యార్థులకు ఉపాద్యాయులుగా విద్యాబోధనం చేయడం గొప్పవిషయమన్నారు. దీని ద్వారా విద్యార్థులలో రేపటితరం బాధ్యతగా సమాజంలో మంచి నడవడిక నేర్చుకుంటా రన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు వెంకటేశ్వర్లు, రమేశ్, జాని, వసంత తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు ఏరియాను కాపాడుకుందాం

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
సింగరేణి ఇల్లెందు ఏరియాను ప్రయివేటీకరణ కాకుండా కాపాడుకోవాల్సిందేనని జేఏసీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియకు ఇల్లెందు భవిష్యత్తును కాపాడేందుకు సింగరేణిని ప్రయివేటు పరం కాకుండా చూడాలని వినతి పత్రం అందజేశారు. దక్షిణ భారత దేశంలోనే బొగ్గుకు పుట్టినిల్లైన ఇల్లెందు గనుల మూసివేత ప్రయివేటీకరణతో చినపోయిందని జేఏసీ నాయకులు అన్నారు. సుమారు 10వేల మంది కార్మికులతో పరోక్షంగా వేలాది మంది కార్మికులకు జీవనోపాధిగా విరాజిల్లినఇల్లెందు ప్రాంతం నేడు కలతప్పిందన్నారు. భూగర్భగనులు మూతపడటం వాటి స్థానంలో ఉపరితలగనులను ప్రారంభించడంతో కార్మికుల సంఖ్యతగ్గడంతో పాటు కార్మికులు ఇతర ప్రాంతాలకు అధికంగా బదిలీ అయ్యారని పేర్కొన్నారు. ఓసీలను సైతం ప్రయివేటీకరణ చేయడం, ఓపెన్ టెండర్లను పిలవడంతో కోయగూడెం ఓసీ-3, అరవిందో కంపెనీకి పోవడంతో కార్మికుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. గతంలో జేకే ఓసీ మట్టి పనులు మాత్రమే ప్రయివేటు వారు తీసేవారని నేడు బొగ్గు తీసే పనులను సైతం ప్రయివేటు చేతికి అప్పజెప్పడంతో కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బొగ్గు తీసే పనులను సింగరేణి యాజమాన్యమే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంల కార్మికులతో కలసి ఆందోళనలు ఉధృతం



చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ, తెరాస, తెబొగకాసం, సిపిఎం, సిఐటీయూ, బీఈఎంఎస్, కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ, ఇఫ్టూ, వైఎస్సార్సీపి, తెదేపా, ఐటీఎన్‌టీయూసీ, ఎన్డీ, ప్రజాపంథా, నాయకులు కె.సారయ్య, బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, సుదర్శనం రంగనాథ్, మేకల శంకర్, పరుచూరి వెంకటేశ్వర్లు, ఎస్.ఏ.నభి, యాకయ్య, తాళ్లూరి కృష్ణ, నాయిని సైదులు, లీలా కృష్ణ, వెంకటనారాయణ, సారంగపాణి, గుండాల వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు




**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఆజాద్ కా అమృత్ మహోత్సవం సందర్భంగా సింగరేణి ఇల్లెందు ఏరియాలో 88వ వారం నిర్వహించే కార్యక్రమంలో సింగరేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారత విజయాలు అనే అంశంపై విద్యార్థులు నవీన భారత దేశంలో మొదటి ప్రధాని చాచా నెహ్రూ పాత్ర గురించి వ్యాసరచన, వకృత్వ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఆయన మట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావిపౌరులు సమాజానికి చైతన్య దీపికలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో పాలుపంచుకొనేందుకు మంచి విద్యా ప్రగతిని సాధించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బుద్దుల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బి.వీరన్న, ఎ.శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం చాచా నెహ్రూ జయంతి సందర్భంగా విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు.

## సింగరేణి పాఠశాలలో చిల్డ్రన్స్ డే ఉత్సవాలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
భారత మొదటి ప్రధాని చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఇల్లెందులోని సింగరేణి పాఠశాలలో విద్యార్థులకు సోమవారం క్రీడా పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి పౌరులు కావున, చక్కటి విద్యా ప్రగతిని సాధించాలన్నారు. ఈ సందర్భంగా పలు అంశాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేసి, చాచా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.సుధాకర్, ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాసరావు, వీరన్న, పద్మావతి, సీతామాలక్ష్మి, రవీందర్, రాజకుమారి, వీరభద్రయ్య, ఎ.శ్రీనివాసరావు, రాజాగౌడ్, విద్యార్థులు సాయిలక్ష్మి, కర్సమ్మ, గీతిక, అన్వర్, పాసి పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాన్ని

## సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ రవిచంద్

**గుండాల, నవంబరు 14 ప్రభాతవార్త :**
మండలంలోని సాయనపల్లి గ్రామములో ఈ నెల 17న ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ వైద్యశాల వైద్యులు రవిచంద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిడిఏ-భద్రాచలం వారి సహకారంతో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎంతో అనుభవం కలిగిన వైద్యులచే ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయబడుతుందన్నారు. ఈ వైద్యశిబిరంలో స్త్రీల, చెవి, ముక్కు, గొంతు, పిల్లల, కంటి, కీళ్ళు, ఎముకలు, సాధారణ వైద్యనిపునుల ఈశిభిరంలో పాల్గొంటారన్నారు. గర్భిణీ స్త్రీలకు స్కానింగ్, రక్త పరీఓలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఆశ్రమ పాఠశాలలో బాలలదినోత్సవం



**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :** ' నేటి బాలలే రేపటి పౌరులు ' అనే సూక్తి వందశాతం నిరూపించబడే బాలల దినోత్సవ వేడుకలను స్థానిక పెద్దగొల్లగూడెం ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానొపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి, వార్డెన్ యస్ .నాగమణి ల సంయుక్త ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని జరిపారు. నెహ్రూ జన్మదినం సందర్భంగా నిర్వహించబడే ఈ కార్యక్రమంలో బాలలచే స్వయం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉపాధ్యాయులుగా ఎవరికి కేటాయించిన తరగతులను వారికి అప్పగించారు.ఎటిడబ్ల్యు వో, యం.ఇ.వో, హెచ్ యం, వార్డెన్, ఉపాధ్యాయురాలు, పిఇటి, ఇలా అనేక ఉపాధ్యాయ పాత్రలలో విద్యార్థులు చక్కగా పాఠాలు భోదించారు. అంతేగాకా అమేజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ వారి మైండ్ స్పార్క్ కంప్యూటర్ విద్యా కోర్సుకు సంబందించి కూడా విద్యార్థులు తన తోటి విద్యార్థులకు కంప్యూటర్ పాఠాలు భోదించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు. స్వయం ఉపాధ్యాయ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి పాఠశాల తరపున విలువైన డిక్షనరిలు అందజేశారు. కంప్యూటర్ విద్యబోధనలో విజేతలుగా ఉన్న వారికి ' ఇఐ ' సింబల్‌తో కూడిన అమేజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ వారి మెమొంటో ను ప్రోగ్రాం అసిస్టెంట్ జి.భావన స్పాన్సర్ చేయగా , పాఠశాల ఉపాధ్యా బృందం చే విజేతకు అందించారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్ యం విజయలక్ష్మి, వార్డెన్ నాగమణి, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# దినసరి వర్కర్ల సమస్యలపై తహశీల్దార్‌కు వినతి

**దమ్మపేట రూరల్ ,ఎ ప్రభాతవార్త :** గత 13 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల కొరకు చేస్తున్న నిరసన దీక్షలో బాగంగా సోమవారం స్థానిక మండల తహశీల్దార్ స్వామికి వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు బాణోత్ వెంకన్న మాట్లాడుతూ ఇప్పటికి 20 రోజులనుండి వివిద ఆశ్రమ పాఠశాలల వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నామని, విధులకు హాజరు కావడంలేదని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని, పాఠాలు భోదించాల్సిన ఉపాధ్యాయులకు అధనపు



భారాన్ని పెట్టి, విద్యార్థులకు వంటలు చేయిస్తున్నారన్నారు. వాస్తవంగా పెరుగుతున్న నిత్యవసరాలకు అనుగుణంగా తమ జీతాలను పెంచమని అడుగుతున్నామే గానీ, గొంతెమ్మ కోరికలు ఏవమీ కోరడం లేదన్నారు. ఇచ్చే జీతాన్ని సక్రమంగా ప్రతితి నెలా క్రమం తప్పకుండా అందజేయమంటున్నామని, ఆరు నెలలకొకసారి, సంవత్సరానికి ఒక సారి జీతాలు ఇస్తే నిత్య జీవనం ఎలా గడపాలని ప్రశ్నించారు. ఉన్నత స్థాయి జిల్లా అధికారులు, కలక్టర్ , ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అప్పారావు, కొర్సా దాసు, వెంకటేష్, బి.శ్రీను, ఆదెమ్మ, నాగమణి, పొట్టా దేవి, లక్ష్మి, సుందర్, రామలక్ష్మి, లక్ష్మీదేవి, గోవిందమ్మ, వీరస్వామి, భద్రయ్య, మంగమ్మ, చంద్రం , ఈశ్వరి తదితరులు ఉన్నారు.

# దేవాలయాల్లో కార్తీక సోమవార పూజలు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** కార్తీమమాస సోమవార పర్వదినాలను పురష్కరించుకొని అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పలు దేవాలయాల్లో భక్తులు పలు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించు కున్నారు. తెల్లవారుజామున 4గంటల నుండే భక్తులు కార్తీక స్నానాలు ఆలచరించి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, కోనేటి బజార్‌లోని శివాలయం, బస్టాండ్ సమీపంలోని లక్ష్మిగణపతి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, శిరిడిసాయి బాబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. శివాలయంలో స్వామివారికి



ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పలు ద్రవ్యాలతో అభిషేకాలను జరిపారు. అదే విధంగా పలువురు భక్తులు నాగేంద్రునికి పుట్టలో పాలు పోసి పూజలు చేసి తమ మొక్కుబడులను



చెల్లించుకున్నారు. కోనేటి బజార్‌లోని శివాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం దేవాలయాల వద్ద దీపారాధనలను వైభవోపేతంగా జరిపారు.

## ఘనంగా స్వయంపాలనా దినోత్సవం



**దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:** అంకంపాలెం గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవం పురష్కరించుకొని విద్యార్థులచే స్వయంపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్‌లు ప్రతీ విద్యా సంవత్సరం 10వ తరగతిలో 100శాతం ఫలితాలు సాధిస్తున్న నేపధ్యంలో విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా పనిచేసిన విద్యార్థులకు, ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తోలెం వెంకటేశ్వర్లు, గ్రామ పెద్ద సోడెం గంగరాజు, ఉపాద్యాయులు రమణ, వెంకటరమణ, రామకృష్ణ, వీరభద్రం, శ్యామల, సంధ్యారాణి, శ్రీను, లత, పాంచాలి, సునీత, కళావతి, నాగేంద్రమ్మ, బేబి, లలిత పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుక



**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:** తొలి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేటి బాలలే రేపటి భవిష్యత్ నిర్మాతలని వారి బంగారు భవిష్యత్ కోసం శ్రమించిన నెహ్రూ ఆశయాలను అనుగుణంగా మనం నడచుకోవాలన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజల అభ్యున్నతి కోసం, అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయిస్తూ వారికి వెలుగు బాటలు వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, నండ్రు రమేష్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం పురష్కరించుకొని విద్యార్థులకు సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. భారత మొదటి ప్రధాని నెహ్రూ గురించి వ్యాసరచన పోటీ నిర్వహించి విజేతలకు, విద్యార్థిని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఫ్యాడ్‌లు, పెన్నులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షులు పరిటాల నాగచక్రధర్‌రావు, కార్యదర్శి పైడి రాంబాబు, కోశాదికారి వాగు సాంబశివరావు, సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగపతిరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు దినసరి ఉద్యోగుల వినతి



**దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న దినసరి ఉద్యోగులు తమ సమస్యలపై సోమవారం తహశీల్దార్ స్వామికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యల సాధనకై గత 17రోజులుగా సమ్మె చేస్తున్న డైలీవేజ్ వర్కర్స్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న వర్కర్‌లను పర్మినెంట్ చేయాలని, సెలవులతో కూడిన మొత్తం 12నెలల జీతం తప్పకుండా ఇవ్వాలని, ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలని, పిఆర్‌సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి నాగేశ్వరావు, బి వెంకన్న, కొరసా దాస్, జె వెంకటేష్, బి శ్రీను, ఆదమ్మ, నాగమణి,దేవి,లక్ష్మి పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:**



కేంద్ర మోడీ ప్రభుత్వం నిత్యావసర ధరలను పెంచి పేదలను దోపిడి చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు పేర్కొన్నారు. సోమవారం సంఘం 7వ మండల మహాసభలో జిల్లా అధ్యక్షులు రేపాకుల శ్రీనివాస్, రాష్ట్ర కమిటి సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్యలు మాట్లాడుతూ రెక్కల కష్టంతో బ్రతుకుతున్న పేదలకు ప్రభుత్వం నల్లదనం పంచుతానని, పేదలను ధనవంతులను చేస్తానని యామమాటలు చెప్పి ఓట్లువేయించుకున్న మోడీ ప్రభుత్వం ధరలు విపరీతంగా పెంచి జేబులకు చిల్లుపెడుతుందని అన్నారు. పోడు సాగుదారులందరికి ప్రభుత్వం పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఉపాధిహామీ పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని, రేషన్ దుకాణాల ద్వారా 14రకాల వస్తువులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి చిరంజీవి, దొడ్డ లక్ష్మినారాయణ, పెనుబల్లి నానారావు, మోరంపూడి కేశవరావు, శ్రీనివాసరావు, కాంతారావు, నారాయణ, రావూరి బ్రహ్మం, చెన్నుపాటి బ్రహ్మయ్య , రాంప్రసాద్, జగపతి, జ్యోతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడిపై పెనుభారంగా పాలకుల విధానాలు

*-కార్పోరేట్ వ్యవస్థకు ప్రయోజనాలు కలిగించే పద్దతులు-సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి-సిఐటియు రాష్ట్ర నాయకులు సాయిబాబా*





*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 14*

పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగానే నేడు సామాన్యులకు ధరలు పెరిగి ఆర్థికంగా పెనుభారంగా మారిందని సిఐటియు రాష్ట్ర నాయకులు ఎం సాయిబాబా అన్నారు. కారేపల్లిలో గల వైఎస్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం కార్మిక చట్టాలు, ఉపాధి హామీపై సెమినార్ నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలో డిసెంబర్ 5,6.7 తేదీలలో ఖమ్మంలో జరుగుతాయన్నారు. కేరళ ముఖ్యమంత్రి హాజరుకానున్న బహిరంగ సబను జయప్రదం చేయాలని కోరారు. పెట్టుబడిదారుల సంపద వృద్ధి చేసే క్రమంలో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. దేశానికి అన్నం పెట్టే రైతుల సమస్యలను విస్మరించటంతోపాటు పండించిన పంటలకు గిట్టుబాటు దరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విచారం వ్యక్తం చేసారు. 8 సంవత్సరాల కాలంలో లక్ష మందికి పైగా రైతులు వివిధ ప్రాంతాలలో ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు నేడు రైతులు పండించే పంటలకు పెట్టిన పెట్టుబడులు సైతం వచ్చే పరిసి _తులు లేవని ఆవేదన వెలిబుచ్చారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసనచట్టం సాదించే లక్ష్యంతో మహాసభలో తీర్మానం చేయనున్నట్లు చెప్పారు. నేడు ఈ పరిస్తితిని అధిగమించాలంటే చౌకదుకాణాల ద్వారా నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడంతోపాటు గ్యాస్‌ధరలు తగ్గిస్తూ విద్యావైద్య రంగాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు రైతులకు గిట్టుబాటు ధరలు కలి ్పంచేలా చర్యలు తీసుకోవాలన్నారు పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఏజెన్సీ ప్రాంతాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భూక్యా వీరభద్రం నాయక్, కొండబోయిన నాగేశ్వరరావు, కె నరేంద్ర, ఎంపిటిసి వడ్డే అజయ్‌బాబు, మాజీ ఎంపిటిసి వజ్జా రామారావు, ఉసిరికాయల పల్లి సర్పంచ్ బానోతు బన్సీలాల్, తలారి దేవప్రకాష్ పాల్గొన్నారు

# రైతులకు అందుబాటులో సహకార సంఘం



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 14*

మండలంలో రైతులకు అందుబాటులో విశాల సహకార పరపతి సంఘం పనిచేస్తుందని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు కారేపల్లిలో గల విశాల సహకార పరపతి సంఘం జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా జెండా ఎగురవేసి సహకార గీతాన్ని ఆలపించారు. పాలక వర్గ సభ్యులు, ఉద్యోగులు, రైతులు ప్రతిజ్ఞ చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అందుబాటులో ఉండేవిదంగా కారేపల్లి క్రాస్‌రోడ్, సీతారాంపురంలో ఈ నెల చివరి వారంలో ధాన్యం కొనుగొలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ధాన్యం ఏ గ్రేడ్ సన్నరకం రూ. 2060, బి గ్రేడ్ దొడ్డు రకం రూ. 2040లకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఏఇవోలతో ధృవీకరించుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని సూచించారు. రైతులకు బుణాల పంపిణీయే కాకుండా విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, డైరక్టర్లు అడ్డగోడ అయిలయ ్య, మర్సకట్ల రోశయ్య, తెరాస మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, ముళ్ల ఏకాంబరం, వాంకుడోతు కరణ్‌సింగ్, దమ్మాలపాటి నాగేశ్వరరావు, సాంభశివరావు, సురేష్, కిష్ణ పాల్గొన్నారు.

# జడ్పి నిధులతో పాఠశాల భవన నిర్మాణం



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 14*

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారు ్దలకు మౌలిక వసతులు కల్పించటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జడ్పిటిసి వాంకుడోతు జగన్ అన్నారు. మండల పరిధిలోని పోలంపల్లిలోగల ప్రభుత్వ పాఠశాలలో జడ్పి నిదులతో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మాణం చేయనున్న గదుల నిర్మాణపు పనులకు సోమవారం శంకుస్తాపన చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2018 నుండి పోలంపల్లిలో పాఠశాల భవనం లేక విద్యార్దులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ నిధులు కేటాయించినటు ్ల చెప్పారు. మన ఊరు-మన బడి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అనేక లక్షల రూపాయలు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని పేర్కొన్నారు అదేవిధంగా జవహర్‌లాల్ జయంతి సందర్బంగా ప్యాన్సీ డ్రస్ పోటీల్లో విజేతలైన విద్యార్ధులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటి చైర్మన్ ఈసం వెంకటేశ్వరు ్ల, పోలంపల్లి సర్పంచ్ గుగులోతు సక్రునాయక్, ఉపసర్పంచ్ కోటయ్య, మాజీ సర్పంచ్ దారావత్ బ ద్రునాయక్, పాఠశాల హెచ్ఎం అజ్మీర వీరూనాయక్, కాంట్రాక్టర రాందాస్‌నాయక్. అంగన్వాడీటీచర్ జబ్బా వెంకటలక్ష్మీ ్మ, వార్డు సభ్యులు మెట్ల భవాని, ఈసం రమాదేవి, అజ్మీర సంపత , ఆనంద్‌బాబు, ఎట్టి కోటేశ్వరరావు, గ్రామస్తులు

# తాగూర్ విద్యాసంస్థలో ఘనంగా నెహ్రూ జయంతి




*వైరా,నవంబర్14,ప్రభాతవార్త:*

వైరాలోని ఠాగూర్ విద్యాసంస్థలో నెహ్రూ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటామని, దేశ ప్రథమ ప్రధానిగా, భారతదేశంలో ప్రజాస్వామ్యం వ్యవస్థ బలపడడానికి ప్రపంచంలో శాంతిని నెలకొల్పడానికి నెహ్రూ చేసిన కృషిని ఆయన కొనియాడారు. భారతదేశం శాంతి మార్గాన్ని ఎంచుకోవడానికి దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టి కావడానికి వ్యవసాయ, పారిశ్రామిక రంగ అభివృద్ధికి నెహ్రూ ఎంతో కృషి చేశారని అన్నారు. బాలలతో గడిపిన క్షణాలు తన జీవితంలో మధురమైనవని ఆయన డిస్కవరీ ఆఫ్ ఇండియాలో రాసుకున్నారని గుర్తు చేశారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దితే సమాజంలో ఉత్తమ పౌరులుగా వెలుగొందుతారని, అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, భారత రాజ్యాంగం రీత్యా బాలలకు కల్పించిన హక్కులను చట్టాలను గౌరవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్ధులకు వ్యాసరచన, డిబేట్, పాటలు, ఆటలు నిర్వహించి గెలుపొదిన విద్యార్ధులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. విద్యార్ధులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంయోగిత, అధ్యాపకులు కృష్ణారావు, లింగారావు, మజీద్, వేణు తదితరులు పాల్గొన్నారు.




# అయ్యప్పల అన్నదానానికి బియ్యం వితరణ



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 14*

సింగరేణి మండలం వెంకటియాతండాలో అయ్యప్ప స్వాముల అన్నదానానికి బియ్యాన్ని మండల తెరాస ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న వితరణగా ఇవ్వగా ఎంపిపి మాలోతు శకుంతల అందజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్ ఎంపిటిసి భూక్యా సోనీ జామ్లా నాయక్, అడ్డగోడ అయిలయ్య, మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్, తెరాస బిసి సెల్ అద్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు తిప్పారపు నాగేంద్రబాబు, రాంకిషోర్‌నాయక్, జర్పల దోనీ, స్వాములు డాక్టర్ శివ గురుస్వామి, బానోతు బాలు గురుస్వామి, బి బాలు, కుమార్, గాంగ్య గురుస్వాములు అఖిల, సిద్దార్ధ, మోహన్ పాల్గొన్నారు

# ఘనంగా బాలల దినోత్సవం





*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 14*

సింగరేణి మండలంలో సోమవారం బాలల దినోత్సవం సందర్బంగా వివిధ పాఠశాలలో స్వయం పాలనాదినోత్సవాలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు కారేపల్లిలో గల కెజిబివిలో ప్రత్యేక అధికారిణి జి ఝాన్సీ సౌజన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్దులు స్వయంపరిపాలనలో భాగంగా తామే ఉపాధ్యాయులై విద్యార్దులకు బోధించారు. సాంస్కబుతిక కార్యక్రమాలు విద్యార్దులచే ప్రదర్శించబడగా ఆహుతులను ఆకట్టుకున్నాయి ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ నెహ్రు ఆశయాలను విద్యార్దులు స్పూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు అదేవిధంగా పోలంపల్లి పాఠశాలలో విద్యార్దులకు ఫ్యాన్సీ పోటీలతోపాటు ఇతర ఆటలను నిర్వహించి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమాలలో ఉపాధా ్యయులు పాల్గొన్నారు.

# గన్నవరంలో నెహ్రూ జయంతి వేడుకలు



*వైరా,నవంబర్14,ప్రభాతవార్త:*

జవహార్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం జెడ్పిహెచ్ఎస్ గన్నవరంలో జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించామని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. చాచా నెహ్రూకి పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ వేడుకను జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగిందని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకొని నెహ్రూని స్మరించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యోహాన్, భవాని, నాగమోహిని, సూర్యనారాయణ, రామకృష్ణస్వామి, నర్సింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా అయ్యప్ప ఇరుముడి పూజలు

**- అయ్యప్ప మాలధారులను అభినందించిన ఎమ్మెల్యే సండ్ర, మాజీ ఎంపి పొంగులేటి**





*కల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త*

కల్లూరు మండలంలో సోమవారం అయ్యప్పమాల ధారులు, కుటుంబ సభ్యులతో కలిసి అయ్యప్ప ఇరుముడి పూజా కార్యక్రమాలు ఘనంగా జరిపారు. మండల పరిధిలోని ముచ్చవరం, ఓబులరావు బంజర్, చెన్నూరుతో పాటు పలు గ్రామాల్లో జరిగిన ఇరుముడి పూజా కార్యక్రమాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని స్వాములకు అభినందనలు తెలిపారు. పడమట లోకారంలోని రామాలయం నందు 42 మంది స్వాములకు రాధాకృష్ణన్ నాయక్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య బంజర్ గ్రామానికి చెందిన బందెల భాస్కర సత్య స్వామి, బందెల రాజాస్వామి, అధిక సంఖ్యలో అయ్యప్పమాల ధారులు పాల్గొన్నారు.

**ఇరుముడి పూజలో పాల్గొన్న మాజీ ఎంపి పొంగులేటి...**

మండల పరిధిలోని ఓబులరావు బంజర్, ముచ్చారం గ్రామాల్లో సోమవారం జరిగిన అయ్యప్పస్వాములు ఇరుముడి పూజా కార్యక్రమాల్లో ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై స్వాములను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెరాస ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబు, మండల, గ్రామనాయకులు, అయ్యప్పస్వాములు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర

**- రెండు కిడ్నీలు కోల్పోయిన వ్యక్తికి ప్రభుత్వం ద్వారా రూ. 8 లక్షలు వితరణ**





*కల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పోచవరం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వాకదాని కోటేశ్వరరావు (27) గత కొంత కాలంగా రెండు కిడ్నీలు పాడవటంతో తీవ్ర అవస్థ పడుతున్న విషయం తెలుసుకున్న కల్లూరు జట్పీటీసీ సభ్యులు కట్టా అజయ్‌కుమార్ విషయాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకువెళ్ళగా చలించిపోయిన ఎమ్మెల్యే సండ్ర వెంటనే ప్రభుత్వం ద్వారా రూ. 8 లక్షల ఎల్ఓసి పత్రాన్ని సోమవారం వాకదాని కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వాకదాని కుటుంబ సభ్యులు శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యను, జట్పీటీసీ సభ్యులు కట్టా అజయ్‌కుమార్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షులు పాలెపు రామారావు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, పోచవరం సొసైటి చైర్మన్ నర్వనేని పెద్ద అంజయ్య, చావా వెంకటేశ్వరరావు, కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్ నండ్రు అన్నపూర్ణ, తాళ్ళూరు వెంకటాపురం గ్రామ సర్పంచ్ మోదుగు సుబ్బారావు, నామా రాధమ్మ, మోదుగు సుబ్బారావు, పారుపల్లి రమేష్‌బాబు, ఎంపిటిసిలు పుసులూరి శ్రీనివాస్, తాళ్ళూరు శ్రీనివాస్, చావా భద్రం, చింతలపూడి బారిస్టర్, ప్రసాద్, చింతలపూడి జనార్ధన్, పోచవరం గ్రామ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సక్కుబాయి కుటుంబాన్ని పరామర్శించిన సంబాని



*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 14*

మండల పరిదిలోని మల్లారంలో మండల కాంగ్రెస్ ఎస్‌టి సెల్ అధ్యక్షులు భూక్యా అంజయ్య మాతృమూర్తి భూక్యా సక్కుబాయి ఇటీవల మరణించగా మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ సోమవారం వారింటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులతో మాటా ్లడి మనోధైర్యాన్ని నింపారు. తరువాత సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోట హన్మంతరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి అల్లుడుతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ టిపిసిసి సబ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కాపా సుధాకర్, కల్లూరు మండల అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, రాష్ట్ర ఎస్‌సి సెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, మండల నాయకులు నాగిరెడ్డి, జిల్లా ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు రవీంద్ర, సత్తుపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాలోతు హుస్సేన్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు కటిక కిరణ్, కిసాన్ సెల్ అధ్యక్షుల ఎర్రి కిష్టారావు, కటికి నరసింహారావు, భూక్యా రాములు, కాపా మహేష్, సీనియర్ నాయకులు రోశయ్య, గోగుల రాఘవ, దగ్గుల నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, జమాల్, పోతురాజు నరేంద్ర, సందీప్, కేశవ్ పాల్గొన్నారు.

## అన్నారుగూడెం పాఠశాలలో బాలల దినోత్సవం

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 14*

తొలి ప్రదాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని సోమవారం అన్నారుగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. ప్రదానోపాద్యాయులు రమేష్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. నెహ్రూ చేసిన సేవలను పిల్లలకు వివరించారు. నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులు స్వయంపాలనా దినోత్సవంలో ఉపాధ్యాయులుగా మారి బోధన చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

**బాలబారతిలో ఘనంగా బాలల దినోత్సవం**

తల్లాడ బాలభారతి విద్యాలయంలో పండిట్ జవహర్‌లాల్ జయంతి సందర్బంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర వ్వహించారు. ఈ సందర్బంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



చిన్నారులు చిత్ర విచిత్ర వేషధారణలో కనువిందుచేసారు చిన్నారుల దేశబక్తి గీతాలను ఆలపించి నృత్యాలతో అలరించారు. నెహ్రూకు పిల్లలపై ఉన్న మక్కువను, భారతదేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ఉపాధ్యాయులు కొనియాడారు. చిన్నారులతో ప్రదర్శించిన నెహ్రూ గురించిన కదంబం అందర్ని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ఉపాధ్యాయులు విద్యార్దులు, వారి తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## వీ.యం. బంజర్ ఉన్నత పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవం



*పెనుబల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త*

జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులతో సోమవారం స్వయం పాలన దినోత్సవం జరిపారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, సిబ్బందిగా అవతారమెత్తి ఉదయం నుండి ఎంతో క్రమశిక్షణతో విధులు నిర్వహించారు. పాఠశాల విద్యార్థి సంఘ నాయకులు అధ్యక్షులు ఆర్.గురుప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్. కవిత, ఉపాధ్యక్షురాలు చందన, కార్యదర్శి అంజలి పర్యవేక్షణలో కార్యక్రమం సాగింది. సాయంత్రం ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయులు బి. నరసింహారావు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. భారత ప్రధమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వి.వి. రామారావు, వై. శ్రీనివాస్, వనమా నాగేశ్వరరావు, ఎస్. పద్మలత, జి.రవికుమార్, వి. ఉమారాణి, సైదారావు, సీహెచ్. వెంకటేశ్వర్లు, మునీరున్నీసాబేగం, హరి ప్రసాద్, వెంకయ్య, కృష్ణ నాయక్, రమేష్, రేణుక, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి రంగారెడ్డిని పరామర్శించిన నామా



*కల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి అత్తునూరి రంగారెడ్డిని ఎంపి నామా నాగేశ్వరరావు సోమవారం వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తగు సూచనలు చేశారు. రంగారరెడ్డి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, జట్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, టీఆర్ఎస్ మండల కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, కప్పలబంధం సర్పంచ్ నందిగం ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో మౌలిక వసతుల పరిశీలన

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 14*



తల్లాడ ప్రభుత్వ ఆసుప త్రిలో మౌలిక వసతులను ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, ఎండివో బి రవీంద్రారెడ్డి పరిశీలించారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజా ప్రతి నిదులతో కలసి పరిశీ లించగా వైద్యాధికారి డాక్టర్ వి నవ్యకాంత్ వివరించారు. ఇటీవల ఎంఎల్ఏ సండ్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రితో మాట్లాడి రూ. 33లక్షలు మంజూరి చేసారని అధికారులకు వివరించారు. ఇటీవల నిర్మించిన షెడ్డును చేపట్టబోయే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ వీరమోహన్‌రెడ్డి, డి వెంకట్‌లాల్, డి భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జివిఆర్, పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

*నేలకొండపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*
ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, పాలేరు నియోజకవర్గం ఇంఛార్జ్ బండి రమేష్ తీవ్రంగా ధ్వజమెత్తారు. డిసెంబర్ 5,6,7 తేదీలలో ఖమ్మం నగరంలో జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం పార్టీ జనరల్‌బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ 5వ తేదీన జరిగే భారీ బహిరంగసభకు ఇంటికో మనిషి, ఊరుకో బండి చొప్పున ప్రజలు తరలి రావాలని ఆయన చెప్పారు. ఈ మహాసభల ప్రచారం కోసం



ఇప్పటికే ఇంటింటికి కరపత్రాలు, పోస్టర్ల పంపిణీ, వాల్‌రైటింగ్, ఇంటింటికి సిపిఎం పేరుతో విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు ఆయన చెప్పారు. మహాసభల ప్రారంభ బహిరంగసభకు లక్ష మంది జన సమీకరణ లక్ష్యంగా చేపట్టాలని ఆయన చెప్పారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిధులుగా కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి.వెంకట్ హాజరౌతారని ఆయన చెప్పారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, దేగల వెంకటేశ్వరరావు, బెల్లం లక్ష్మీ, కట్టెకోల వెంకన్న, శీలం అప్పారావు, ఎరదేశి నర్సింహారావు,బలుసు ప్రమీల, పెద్దిరాజు నర్సయ్య, ఎస్‌కే.మజీద్, చింతలపాటి భాస్కర్, పెరుమాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిస్ క్యాంపు



*వైరా,నవంబర్14,ప్రభాతవార్త:*
వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ 320ఈ గవర్నర్ తీగల మోహన్‌రావు పిలుపు మేరకు జిల్లా సేవా కార్యక్రమంలో భాగంగా వైరా మండలం రూరల్ గ్రామీణ ప్రాంతం అయిన స్నానాల లక్ష్మీపురంలో గ్రామ ప్రజలకు షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 85 మంది పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ షుగర్ పేషెంట్లు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జాగ్రత్తగా ఉండాలని పదే పదే ఇన్సూలిన్ తీసుకోవడం సరికాదని, ఇన్సూలిన్ అధిక మోతాదులో తీసుకుంటే కండరాలు సహజ శక్తిని కోల్పోతాయని అన్నారు. అంతేకాకుండా షుగర్ లెవెల్స్ పెరగడం లేదా అతి తక్కువగా పడిపోవడం లాంటి ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రతి మనిషి వ్యాయామం చేయాలని, శరీరానికి ఎంతో మంచిదని అప్పుడే షుగర్ కంట్రోల్‌లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ టి.నాగరాజు, మల్లు రామకృష్ణ, ఆర్ఎంపి సంగెపు కృష్ణ, ఏఎన్ఎం కె.కవిత, ఆశావర్కర్ కృష్ణవేణి, దరిపల్లి శ్రీనివాసరావు, లయన్స్ సభ్యులు అబ్బూరి రమేష్, గోంగూర శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు: నంబూరి మధు

*వైరా,నవంబర్14,ప్రభాతవార్త:*



వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జవహార్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వైరాలో 2వ వార్డు బిసి కాలనీలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు విచ్చేసి మాట్లాడుతూ దేశ మొదటి ప్రధాని నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు చదువుతో పాటు పెద్దల పట్ల వినయంగా ఉండటం కూడా నేర్పించాలని అన్నారు. బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దితే సమాజంలో ఉత్తమ పౌరుడుగా వెలుగొందుతారని అన్నారు. 2వ వార్డు కౌన్సిలర్ బత్తుల గీత మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు క్రమశిక్షణ నేర్పించాలని, బాలలు ఎంత ధృడంగా ఉంటే మన దేశం కూడా అంతే ధృడంఆ ఉంటుందని అన్నారు. అనంతరం యనమద్ది శ్రీనివాసరావు సహకారంతో పిల్లలకు బుక్స్, పెన్సిల్, స్కేల్స్, బాక్సులు, చాక్లెట్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పెనుగొండ ఉపేంద్రరావు, మిట్టపల్లి నాగి, చింతలపూడి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేష్, ఏడునూతల బుచ్చిరామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మోహన్‌రావు, టీచర్లు లోకా స్వప్న, ఎండి.సతీమా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



*నేలకొండపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*
కొరట్లగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ-2 కేంద్రం నందు సోమవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి బాలురు వివిద వేషదారణలతో కనువిందు చేసారు. ఈ కార్యక్రమంలో అ ంగన్‌వాడీ టీచర్ బచ్చలకూరి నిర్మల, ఆయా ఉషా పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

## విద్యార్ధినీలే ఉపాధ్యాయులైన వేళ



*కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*
కామేపల్లి కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ స్వాతి సారథ్యంలో వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు.స్వయం పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్ధినీలే ఉపాధ్యాయులుగా పాత్రను పోషించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు.మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు వేడుకల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి విద్యార్ధినిలకు, విద్యా బోధన చేసి తోటి విద్యార్థులకు విద్యాబుద్ధలు నేర్పి చైతన్య పరిచిన విద్యార్ధినీలకు ప్రోత్సాహకంగా బహుమతులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ....బాలికలు విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఎస్ఎస్సీలో ఉత్తమ ఫలితాల సాధనకు ఇప్పటినుండే కృషి చేయాలన్నారు.లక్ష్య సాధనకు విద్యార్ధినీలతో పాటు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

పట్టుదల ఉంటే సాధించలేనిది సమాజంలో ఏదియు లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్ధినీలు పాల్గొన్నారు.




## ప్రార్ధనామందిరం అభివృద్ధికి కందాళ విరాళం



*నేలకొండపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*
ప్రార్ధనా మందిరాల అభివృద్ధికి గాను రూ.3లక్షల 75వేలు విరాళంగా పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరెడ్డి ప్రకటించారు. ఈ మేరకు సోమవారం కూసుమంచి ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయంలో ఆయా ప్రార్ధనా మందిరాల భాధ్యులకు నగదు చెక్కులను ఆయన అందచేసారు. నేలకొండపలి లోని ఎస్సీ,బిసి కాలనీ చర్చి అభివృద్ధి కొరకు రూ.లక్ష, ఆరెగూడెం గ్రామంలోని బాపిస్ట్ చర్చి అభివృద్ధి కొరకు రూ.75వేలు, కొరట్లగూడెం గ్రామంలోని ఇమానియల్ చర్చీ అభివృద్ధి కొరకు రూ.2లక్షలు ఆయన విరాళంగా అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, స్దానిక పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాజపుత్ర శ్రీనివాససింగ్, మండల టిఆర్ఎస్ నాయకులు బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహారావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు పాల్గొన్నారు.

## ఘనంగా సహకార దినోత్సవ వేడుకలు



*నేలకొండపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*
69వ సహకార దినోత్సవం వేడుకలు సోమవారం పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయం వద్ద పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు సహకార జండాను ఎగురవేసారు. అనంతరం మిటాయిలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మీ, ఎంపిటిసి మెంబర్ లక్ష్మయ్య, పిఏసిఎస్ వైస్‌చైర్మన్ విజయభాస్కర్, డైరక్టర్‌లు భాస్కరరెడ్డి, సామేలు, వెంకట్రామయ్య, నాగేశ్వరరావు, గండు శ్రీను, రైతుబంధు కన్వీనర్ వీరారెడ్డి, సభ్యులు మారగాని పద్మారావు, రైతులు మారగాని వీరబాబు, హరినాథ్‌బాబు, కనకారావు, ఆవుల వెంకయ్య, కారుమంచి శ్రీను, సొసైటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడుగా వీరయ్య

*నేలకొండపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి టూ చెన్నారం రూట్ ఆటో యూనియన్ అధ్యక్షుడుగా బల్లి వీరయ్య ఎన్నికైనారు. ఆటో యూనియన్ అధ్యక్ష పదవికి సోమవారం జరిగిన ఎన్నికలలో మొత్తం ఓట్లు 54 కాగా 51 ఓట్లు పోలైనాయి. ఇందులో బల్లి వీరయ్యకు 28 ఓట్లు రాగా, పాల్వాయి హుస్సేన్‌కు 23 ఓట్లు వచ్చాయి. ఆటో యూనియన్ అధ్యక్షుడుగా బల్లి వీరయ్య 5ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆటో యూనియన్ అధ్యక్షుడుగా బల్లి వీరయ్య గెలుపొందడం పట్ల పలువురు ఆటో యూనియన్ సభ్యులు హర్షం ప్రకటించారు.



## అన్ని పోలీస్ స్టేషన్లలో దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

కొత్తగూడెం క్రైం, నవంబర్ 14 – ప్రభాతవార్త:
జిల్లాలోని ప్రతీ పోలీస్ స్టేషన్లలో దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు., సాధారణ ప్రజల మాదిరిగానే ఏమైనా సమస్యలతో పోలీస్ స్టేషనర్‌కు వచ్చే దివ్యాంగులు కూడా అధికారులతో తమ సమస్యలను నేరుగా తెలుపుకునే విధంగా జిల్లాలోని ప్రతీ పోలీస్ స్టేషన్లలో వీల్ చైర్, ర్యాంపులను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. ఎస్పీ కార్యాలయానికి సమస్యలతో వచ్చే దివ్యాంగుల కోసం ఈ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు అన్ని పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసేందుకు అధికారులందరికీ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

## సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం, నవంబర్ 14 – ప్రభాతవార్త:

సమస్య పరిష్కారానికి ప్రజావాణిలో అందజేసిన ధరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో స్వర్ణలత తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల ధరఖాస్తులు స్వీకరించారు. ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సహకార వారోత్సవాలు ప్రారంభం

కొత్తగూడెం, నవంబర్ 14 – ప్రభాతవార్త:
నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు జరిగే 69వ సహకార వారోత్సవాలు సందర్భంగా జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు సహకార జెండాను ఆవిష్కరించారు. సహకార గీతాన్ని ఆలపించి సహకార ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డీసీవో మాట్లాడుతూ... భారత దేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని సహకార జెండా ఆవిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. దేశంలోని నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, పేదరిక నిర్మూలనకు, రైతుల సంక్షేమానికి సహకార



వ్యవస్తను పటిష్ట పర్చాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. అదే విధంగా సంఘాల పటిష్టత వాటి అభివృద్ధి కార్యక్రమాలు తదుపరి సహకార సంఘాల ద్వారా ప్రతీ రైతుకు ఎలా తోడ్పాటును అందించాలో వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార వారోత్సవాల అధ్యక్షులు, ముఖ్య కార్యనిర్వహణ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య హక్కు చట్టం సద్వినియోగం చేసుకోవాలి

### న్యాయ చైతన్య సదస్సులో మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్14:
14 ఏండ్ల లోపు బడిఈడు పిల్లలందరూ విద్య హక్కు చట్టం సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ కోర్టు మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం చిల్డ్రన్స్ డే వేడుకల్లో భాగంగా మణుగూరు బీసీ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్, శ్రీవిద్య టెక్నో హైస్కూల్ విద్యార్థులతో ఏర్పాటు చేసి న్యాయ చైతన్య సదస్సులో పాల్గొని మాట్లాడారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలు చల్లి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు విద్య హక్కు చట్టంతోపాటు పలు చట్టాలపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో మణుగూరు కోర్టు బార్ అసోషియేషన్ కూర్మ విజయరావు, న్యాయవాదులు కవిత, భాస్కర్, సంధ్య, పద్మావతి, వాసవి, లావణ్య, అశోక్, రవి, బిసి రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ నబి, శ్రీవిద్య టెక్నో హైస్కూల్ కరస్పాండెంట్ నూకారపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీదారుల దరఖాస్తులకు సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలి

ఖమ్మం,నవంబర్ 14ప్రభాతవార్త:

ఆర్జీదారుల సమస్యను పరిశీలించి, పరిష్కార స్వభావాన్ని ఆర్జీదారులకు వివరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి అధికారులు సూచించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గ్రీవెన్స్ డేలో ఆర్జీదారుల నుండి దరఖాస్తులను అదనపు కలెక్టర్ స్వీకరించి సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ముదిగొండ మండలం, కట్టకూరు గ్రామంకు చెందిన చెన్ను అంజయ్య 111 సర్వే నెంబర్‌లో గల పట్టా భూమికి దారి ఇప్పింగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ముదిగొండ తహాశీల్దార్‌కు సూచించారు. చింతకాని మండలం చిన్నమండవ గ్రామంకు చెందిన ఎన్.రోజ తనకు దళితబంధు పథకం వర్తింపచేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన నిమిత్తం ఎస్సీ కార్పోరేషన్ ఇడికి సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి, కలెక్టర్ పరిపాన అధికారి మదన్‌లాల్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా మైదానాన్ని పరిశీలించిన ఎస్పీ

కొత్తగూడెం క్రైం, నవంబర్ 14 – ప్రభాతవార్త:

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో నూతనంగా శిక్షణ కోసం సిద్ధం చేస్తున్న మైదానాన్ని జిల్లా ఎస్పీ వినీత్ సందర్శించారు. శిక్షణ, పరేడ్ కోసం పోలీసు అధికారులకు, సిబ్బందికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను ఏరాప్రటు చేయడం జరుగుతుందని అన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి స్పోర్ట్స్‌కు సంబంధించిన అన్ని రకాల క్రీడా వసతులను కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు.

# ముఖ్యమంత్రి ఓఎస్డీ ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. భవనాల ప్రారంభోత్సవ ముహూర్తం ముంచుకొస్తున్న తరుణంలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. పరిపాలన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నూతన భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్న దృష్ట్యా ప్రజలకు ప్రభుత్వ సేవలు జిల్లా స్థాయి అన్ని రకాల కార్యాలయాలు ఒకే గొడుగు కిందకు సత్వర సేవలు తీసుకురావాలనే ఉద్ధేశ్యంతో ఈ కార్యాలయాలు నిర్మిస్తున్నట్లు ఆమె వివరించారు. ప్రభుత్వ ఆదేశాలు, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా నిర్మాణంలో ఉన్న భవనాల ప్లాన్‌ను పరిశీలించిన ఆమె గ్రీనరీ, వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా వివిధ రకాల మొక్కలను ఎంపిక చేసి నాటాలని పలు సూచనలు చేశారు. భవనాల మొత్తం కలియతిరిగి విద్యుత్ పనులు, ఏసీ, ఫ్యాన్ల ఏర్పాటు, డ్రైనేజీ, పార్కింగ్, టైల్స్ పనులు వివిధ దశల్లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, వివెంకటాయపాలెం సర్పంచ్ రావెళ్ల మాధవి, ఎంపీపీ భూక్యా గౌరి, జడ్పీటీసీ మాలోతు ప్రియాంక, చైర్మన్‌జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్, విద్యుత్ ఎస్ఈ ఏ.సురేందర్, పబ్లిక్ హెల్ ఈఈ రంజిత్, మిషన్ భగీరథ ఈఈలు పుష్పలత, వాణిశ్రీ, ఎంపిడివో రామకృష్ణ, తహాశీల్దార్ నరసింహారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం






### జాన్సన్ కిడ్స్ స్కూల్లో..

ఖమ్మం పట్టణంలోని గట్టయ్య సెంటర్‌లో గల జాన్సన్ కిడ్స్ పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సౌభాగ్య మాట్లాడుతూ.. బాలల దినోత్సవ ప్రత్యేకను వివరించారు. చిన్నతనం నుండే పిల్లలకు ఒత్తిడి లేని చదువు ద్వారా చిన్నారులను అత్యంత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే తమ విద్యా సంస్థ ఉద్ధేశమన్నారు. ఈ సందర్భంగా పిల్లల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### శ్రీచైతన్యలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నేటి బాలలే రేపటి దేశ ప్రగతికి పట్టుగొమ్ములని శ్రీ చైతనన విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు అన్నారు. స్థానిక మమత ఆసుపత్రి రోడ్‌లోని శ్రీ చైతన్య ఇంటర్‌నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహంచారు. ఈ వేడుకలో పాల్గొన్న విద్యార్థులనుద్ధేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఒక నిర్ధిష్టమైన ప్రణాళికను ఎంచుకొని ఆ ప్రణాళిక దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం చేతన్ మాథూర్, ప్రిన్సిపాల్స్



టీఎల్ఎన్‌శర్మ, జి.నాగప్రవీణ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కెవిఆర్, రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, విష్ణు, నవీన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### న్యూవిజన్‌లో చాచా నెహ్రూ పుట్టినరోజు వేడుక

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అబాద్ అలీ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వయం పాలక దినోత్సవంలో చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి ఆమోఘంగా కనిపించారు. ఈ సందర్భంగా న్యూవిజన్ పాఠశాల ప్రిన్సిపాలన అబాద్ అలీ మాట్లాడుతూ దేశ భవితవ్య నిర్మాణం జరిగేది పార్లమెంట్‌లో కాదు, పాఠశాలలో అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూవిజన్ విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్ కార్తీక్, ఉపాధ్యాయ బృందం, చిన్నారులు పాల్గొన్నారు.

### హార్వెస్ట్‌లో స్వయంపాలనా దినోత్సవం

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని హార్వెస్ట్ స్కూల్‌లో సెల్ఫ్ గవర్నమెర్ డేను ఘనంగా నిర్వహహించారు. 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠాఉ బోధించారు. తమ



కిష్టమైన సబ్జెక్టులతో కసరత్తు చేసి పిల్లలకు అద్భుతంగా బోధించారు. హార్వెస్ట్ విద్యా సంస్థల కరస్పాండెంట్ రవిమారత్ మాట్లాడుతూ చిన్నతనం నుండే పిల్లలకు ఒత్తిడి లేని చదువు ద్వారా చిన్నారులను అత్యంత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే తమ విద్యా సంస్థల ఉద్ధేశమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

